


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


భారత్ ఘనవిజయం




సంపుటి : 14 | సంచిక : 66 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 06-03-2026 | పేజీలు :12 | వెల :03/-


## గుడ్ న్యూస్ -మరో పథకం ప్రకటించిన -సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే కాన్పు సమయంలో రూ.25వేలు ఇస్తామని గురువారం నాడు అసెంబ్లీ సాక్షిగా కీలక ప్రకటన చేశారు. ప్రతి కుటుంబంలోని కుటుంబసభ్యుల సంఖ్య పెరిగే కొద్దీ వారికి ప్రోత్సాహకాలు ఉంటాయని చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటివరకూ కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు పాపులేషన్ మేనేజ్‌మెంట్ గురించి చర్చిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పాపులేషన్ మేనేజ్ మెంట్ పాలసీ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఏపీ నిలుస్తుందని తెలిపారు.ప్రస్తుతం 1.5గా ఉన్న టీఎఫ్ఆర్‌ను 2.1కు తీసుకువెళ్లడమే ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో తన మాటలను వ్యతిరేకించిన జేపీ వంటి వారు ఇప్పుడు సమర్థిస్తున్నారని అన్నారు. ఇటీవల ఆర్ఎస్ఎస్ మోహన్ భాగవత్ కూడా పాపులేషన్ గురించి ప్రస్తావించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మన దేశంలో యూపీ, బిహార్ లో మాత్రమే ఎక్కువ జనాభా ఉన్నారని చెప్పుకొచ్చారు. 2023 నివేదిక ప్రకారం ఏపీలో ఏడాదికి 6.70లక్షల మంది పిల్లలు మాత్రమే పుడుతున్నారని.. ఈ లెక్కన 2047 నాటికి ఏపీలో వృద్దుల సంఖ్య ఏ స్థాయిలో పెరిగిపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే జనాభా వృద్ధిపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఇజ్రాయెల్ అణు కేంద్రంపై ఇరాన్ హెచ్చరిక

- పాలన మార్పు వ్యాఖ్యలపై ఆగ్రహం
- డిమోనా కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరిక
- చమురు మౌలిక సదుపాయాలపై క్షిపణి ముప్పు



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరింత ఉధృతమయ్యాయి. తమ దేశంలో పాలన మార్పునకు ప్రయత్నిస్తే ఇజ్రాయెల్‌లోని డిమోనా అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. గత ఆరు రోజులుగా అమెరికా, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు ఖమేనీ ఇజ్రాయెల్ మరియు అమెరికా సంయుక్త దాడుల్లో మృతి చెందినట్లు వార్తలు రావడంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఆయన మరణం తర్వాత ఇరాన్‌లో ఆగ్రహావేశం పెరిగింది. దీంతో యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా మరియు ఇజ్రాయెల్ తమ లక్ష్యాలను సాధించాయని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎప్పుడైనా యుద్ధాన్ని ఆపివేయవచ్చని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. అయితే దీనిపై స్పందించిన ఇజ్రాయెల్ అధికారి, ఇరాన్‌లో పాలకులు మారే వరకు యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఆంక్షలు



శ్రీనగర్ : పాక్షిక ఆంక్షలతో కాశ్మీర్‌లో ప్రజా జీవనం స్థంభించింది. వరుసగా ఐదవరోజైన గురువారం కూడా కొన్ని ప్రాంతాల్లో ఆంక్షలు కొనసాగుతున్నాయి. అమెరికా-ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ హత్యకు వ్యతిరేకంగా కాశ్మీర్ వ్యాప్తంగా నిరసనలు చెలరేగిన సంగతి తెలిసిందే. దీంతో సోమవారం నుండి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆంక్షలు విధించారు. శనివారం వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో పాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించారు.

## ఇరాన్ యుద్ధంతో పాక్ పరిస్థితి అధ్వానం



చమురు వాడకంపై ఆంక్షలు.. ఇదీ పరిస్థితి ఇరాన్ యుద్ధం ప్రభావం పాకిస్తాన్‌పై దారుణంగా పడుతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా చమురు సరఫరా ఆగిపోవడంతో పాకిస్తాన్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే చమురు వాడకంపై ఆంక్షలు విధించింది ప్రభుత్వం. ఇరాన్ యుద్ధం ప్రభావం పాకిస్తాన్‌పై దారుణంగా పడుతున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా చమురు సరఫరా ఆగిపోవడంతో పాకిస్తాన్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే చమురు వాడకంపై ఆంక్షలు విధించింది ప్రభుత్వం. పాకిస్తాన్‌కు అత్యధికంగా చమురు సరఫరా అందేది హోర్ముజ్ జలసంధి నుంచే. కానీ, ఆ మార్గంలో చమురు రవాణాపై ఇరాన్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.

## దలాల్ స్ట్రీట్‌పై యుద్ధ పంజా

మూడు రోజుల్లో రూ.21 లక్షల కోట్ల సంపద ఆవిరి

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమ, అమానవీయ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు భారతీయ స్టాక్ మార్కెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. వరుసగా మూడో సెషన్‌లోనూ కుప్పకూలాయి. బుధవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు 1 శాతంపైగా పతనమవడంతో ఇన్వెస్టర్ల సంపద మరో రూ.9.1 లక్షల కోట్ల మేర హరించుకుపోవడంతో బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.447.18 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. మూడు సెషన్లలో దాదాపు రూ.21 లక్షల కోట్ల సంపద తుడుచుకుపెట్టుకుపోయింది. బుధవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 1,122.66 పాయింట్లు లేదా 1.40 శాతం నష్టపోయి 79,116కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 385.20 పాయింట్లు లేదా 1.55 శాతం పతనమై 24,480కు క్షీణించింది. ఫిబ్రవరి 26 నుండి ఇప్పటివరకు సెన్సెక్స్ ఏకంగా 3,805 పాయింట్లు లేదా 4.6 శాతం, నిఫ్టీ 1,191 పాయింట్లు లేదా 4.7 శాతం కోల్పోవడం మార్కెట్ తీవ్రతకు నిదర్శనం. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భగ్గుమంటున్నాయి.



## ఘనంగా అర్జున్ టెండూల్కర్ వివాహం



ముంబయి : ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహం గురువారం ముంబయిలో ఘనంగా జరిగింది. ముంబయికి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు, తన స్నేహితురాలు సానియా చందోక్‌ను అర్జున్ వివాహం చేసుకున్నారు. సానియా చందోక్ మిస్టర్ పాస్ పెట్ స్పా సంస్థను నిర్వహిస్తున్నారు. వీరి వివాహానికి ఏపీ మంత్రి నారా లోకేష్ దంపతులు హాజరై, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐసీసీ ఛైర్మన్ జైషా,టీమ్ఇండియా మాజీ క్రికెటర్లు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## నేపాల్‌లో ఓటింగ్ ప్రారంభం



ఖాట్మండు: సోషల్ మీడియా నిషేధంతో చెలరేగిన జెన్ సి అల్లర్ల తర్వాత నేపాల్‌లో ఓటింగ్ ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. ప్రధాని పదవికి ముగ్గురు నాయకులు పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల్లో మాజీ ఖాట్మండు మేయర్, స్వతంత్ర రాజకీయ పార్టీ నాయకుడు బాలేంద్ర షా, నేపాలీ కాంగ్రెస్ నాయకుడు గగన్ థాపా, మరియు జెన్ సి నిరసనల తర్వాత పదవీచ్యుతుడైన మాజీ ప్రధాన మంత్రి, నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ (యూనిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్) అధ్యక్షుడు కెపి శర్మ ఓలి తలపడుతున్నారు. సోమవారం అర్ధరాత్రి ఎన్నికల ప్రచారం ముగిసింది. 18.9 మిలియన్ల ఓటర్లు ఉన్నారు. 165 సీట్ల ప్రతినిధుల సభకు 3406 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత నేపాల్‌లో అశాంతి ప్రారంభమైంది.

## యుద్ధనౌకను ముంచేయడంపై ఇరాన్ ప్రతీకారం



టెహ్రాన్: తన యుద్ధనౌకపై జలాంతర్గామితో అమెరికా దాడి చేసి సముద్రంలో ముంచేయడంపై ఇరాన్ ప్రతీకారం తీర్చుకున్నది. అమెరికాకు చెందిన ఆయిల్ ట్యాంకర్ షిప్‌పై దాడి చేసింది. గురువారం ఉత్తర పర్షియన్ గల్ఫ్‌లో ఒక అమెరికన్ ట్యాంకర్‌పై క్షిపణులతో ఎటాక్ చేసినట్లు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. ఇరాన్ దాడి వల్ల అమెరికా ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు వ్యాపించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. కాగా, ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా వార్‌షిప్ భారత్‌లో జరిగిన నౌకాదళ విన్యాసాల్లో పాల్గొన్నది. ఆ తర్వాత ఇరాన్‌కు అది బయలుదేరింది. మంగళవారం రాత్రి శ్రీలంక తీరం సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఆ ఇరాన్ యుద్ధనౌకపై అమెరికా సబ్‌మెరైన్ దాడి చేసింది. టార్పెడ్‌తో ఎటాక్ చేయడంతో ఇరాన్ యుద్ధనౌక దేనా రెండు ముక్కలై సముద్రంలో మునిగిపోయింది.కొంతమందిని శ్రీలంక నేవీ కాపాడింది. సుమారు 36 మంది ఇరాన్ నావికులు ప్రస్తుతం శ్రీలంకలో చికిత్స పొందుతున్నారు.

## "అవును.. రాజీనామా చేస్తున్నా" నితీష్‌కుమార్



పాట్నా : జెడియు అధ్యక్షుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఎక్స్‌లో ప్రకటించారు. రాష్ట్రంలో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వెలువడుతున్న సంగతి తెలిసిందే. రెండు దశాబ్దాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వానికి నేతృత్వం వహించిన తాను సిఎం పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్తున్నట్లు నితీష్‌కుమార్ ధృవీకరించారు. కోరిక తనకు చాలాకాలంగా ఉందని ఎక్స్‌లో పేర్కొన్నారు.

పల్లె వెలుగు

శుక్రవారం 06/03/2026

## టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ను మర్యాదపూర్వకముగా కలిసిన కాళికాంబ ఆలయ నూతన పాలకమండలి



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్ గా ఎన్నికైన బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య , తన కమిటీ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటులోనూ, నూతన కమిటీ ఎంపికలోనూ మొదటి నుండి వెన్నంటి ఉండి సహకరించినందుకు గాను చైర్మన్ సుబ్బలక్ష్మయ్య మరియు ధర్మకర్తలు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆలయ అభివృద్ధికి మరియు భక్తుల సౌకర్యార్థం కమిటీ సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త పాల్గొన్నారు.

## వేరుశనగ పంటకు గిట్టు బాటు ధర కల్పించాలని రైతుల ధర్నా



ఆదోని రూరల్ పల్లె వెలుగు

ఆదోని మార్కెట్ కమిటీ లో వేరుశనగ పంట గత నాలుగు రోజుల గా ధరలు పడిపోవడంతో రైతులు మార్కెట్ యాడ్ సెక్రటరీ కార్యాలయం ముందు గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.మార్కెట్ యార్డులో గత నాలుగైదు రోజుల క్రితం పదివేల రూపాయలు పలికిన వేరుశనగ ధరలు పడిపోవడంతో రైతులు ఆగ్రహానికి గురై రైతు సంఘం ఆధ్వర్యంలో సెక్రటరీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు, రైతులు మాట్లాడుతూ వ్యాపారస్తులు అందరు కుమ్మక్కై ఉద్దేశపూర్వకంగానే ధరలు తగ్గించినట్లు ఆరోపించారు. పాసింగ్ విధానం రద్దు చేయాలని అడిగినందుకే వ్యాపారస్తులు ఇలా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోయారు. కావున ప్రభుత్వం వెంటనే జక్కింగ్ చేసుకొని వేరుశనగ పంటకు కనీసం 10 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే టెండర్ అయిన తర్వాత వేరుశనగ కుప్పలు వెడల్పు చేయరాదని డిమాండ్ చేశారు. తూకం వేసే దగ్గర వేమెన్ లు సరిగా ఉండడం లేదన్నారు. తూకంలో రైతులకు మోసం జరిగే అవకాశం ఉందని అన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయకృష్ణ మరియు సెక్రెటరీ గోవిందు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లింగన్న, రామాంజనేయులు, వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాణీ పబ్లిక్ స్కూల్లో వెజిటబుల్స్, ఫ్రూట్స్ ఫెస్టివల్

తాడేపల్లిగూడెం




జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్లకు అలవాటుపడిన నేటి తరుణంలో విద్యార్థులకు పండ్లు, కూరగాయల ప్రాముఖ్యతను తెలియజేసే ఉద్దేశంతో ఈ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ ఫెస్టివల్ని నిర్వహించినట్లు వాణి సేవా సంస్థ అధ్యక్షుడు అభ్యుదరు తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వాణీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వాణి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పండ్లు, కూరగాయల ప్రాముఖ్యతను తెలియజేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలను అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు వివిధ రకాల కూరగాయలు, పండ్లతో ప్రదర్శనలు చేసి వాటి పోషక విలువలను వివరించారు. విద్యార్థులు పండ్లు, కూరగాయల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరిగి ప్రకృతి పట్ల ప్రేమ, అవగాహన ఏర్పడతాయని వాణి పబ్లిక్ స్కూల్ అధినేత కొల్లి సూర్య కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, సరళ, జ్యోతి, దేవి, పార్వతి, కృష్ణమోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణ కేంద్రంలోని చిన్మయ మిషన్ విద్యాలయం నందు శక్తి టీం బృందాలచే అవగాహన కార్యాక్రమం ఏర్పాటు

మళ్లీ వెలుగు నంద్యాల క్రైమ్.





నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నీ స్కూల్లలో మరియు కాలేజీలలో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది జిల్లా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల చిన్మయ మిషన్ విద్యాలయ హై స్కూల్ నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా తెలియజేయడంతో పాటు మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలన్నాను. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు, మహిళలు,చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలి తెలిపారు. నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు.బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

## హోలీ పండుగ వచ్చిందంటే మగవారు చీర కట్టాల్సిందే

ఆ ఊరిలో వింత ఆచారం

కోరిక తీరాలంటే కోక కట్టాల్సిందే

ఆదోని రూరల్ పల్లె వెలుగు





భారత దేశంలో హోలీ పండుగ వచ్చిందంటే మనకు రంగులు గుర్తుకు వస్తాయి మనం ఈ పండుగను పిల్లలు నుండి పెద్దల వరకు రంగులు పూసుకుని చాలా ఆనందాల మధ్య జరుపుకుంటాం.అయితే కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతేకుళ్ళురు గ్రామంలో మాత్రం ఈ హోలీ పండుగను విచిత్ర వేష ధారణలతో ,ఆడవారు మగవారి దుస్తులలో, మగవారు ఆడవారి వేశధారాలతో అలంకరించుకొని ఈ పండుగను జరుపుకుంటారు. కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతే కుళ్ళురు గ్రామం లో హోలీ పండగ వచ్చిందంటే ఆ గ్రామంలో మగవాళ్ళు చీర కట్టుకొని ముస్తాబవుతారు.ఇది తాత,ముత్తాతల నుంచి వస్తున్న ఆచారం .అనుకున్న కోరికలు తీరితే మగ వారు ఆడవాళ్ల మాదిరి ముస్తాబై పిండివంటలు తీసుకొని కుటుంబ సభ్యులతో కలిసి “రతి మన్మధులకు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ వింత ఆచారం కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతకోడ్లూరు గ్రామం లో జరుగనుంది. మగవారు మగువులు గ చీరలు ఆభరణాలు ధరించి హోలీ పండుగ సందర్భంగా వేద పండితులు ఆలయం కు మగవారు తమ కోరికలు తీర్చుకొడానికి స్త్రీ వేష దారిణిలో ఆలయానికి వచ్చి తమ మొక్కుబడులు చెలిస్తారు.ఈ ఆచారం నిరక్షరాసులు పాటించాలనుకుంటే పొరబాటు. విద్యావంతుల సైతం తమ కోరికలు నెరవేర్చుకోనుటకు స్త్రీ వేషధారణ తో వచ్చి రతి మన్మమధుల కు మొక్కుబడులు చెల్లించు కున్నారు.భక్తులు తమ గ్రామ సుభిక్షం కొరకు వ్యవసాయం,ఉద్యోగ,వివిధ రంగాల్లో తమ కోరికలు నెరవేరలంటే మగవారు ఆడ వేష దారణలో చీర కట్టాల్సిందే.భక్తులు తమ అనుకున్న కోరికలు తీరిన తర్వాత చీర కట్టక పోతే అనిష్టం కలుగుతుందని వారి నమ్మకం. ఈ వింత ఆచారాన్ని తిలకించడానికి పొరుగు రాష్ట్రలైన కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారు. పోలీసులు గట్టి బందోబస్త ఏర్పాటు చేశారు.

## నంద్యాలలో రెండో రోజు ఉత్సాహంగా విరాళాల సేకరణ

జనబలమే ఎర్రజెండా ఊపిరి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు సాగించేందుకు, భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేసే లక్ష్యంతో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల పట్టణంలో రెండో రోజూ నిధుల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. సీపీఐ సీనియర్ నాయకులు మురళీధర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు గురువారం పట్టణంలోని ప్రధాన వ్యాపార కూడళ్లలో దళాలుగా విడిపోయి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ.. నిత్యం పేద ప్రజల కష్టాల్లో తోడుండేది, పాలకుల ప్రజా వ్యతిరేక నిర్ణయాలను గొంతెత్తి ప్రశ్నించేది ఒక్క ఎర్రజెండానే అని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీ బలోపేతం అంటే ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ నిధుల సేకరణకు వర్తక, వ్యాపార వర్గాలు, సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం విశేషమన్నారు. పాలకుల అణచివేత ధోరణులను ఎదిరించడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ పార్టీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి. సుశీలమ్మ, పట్టణ అధ్యక్షురాలు పద్మావతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిధుల సేకరణను విజయవంతం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండిలిఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి

పల్లె వెలుగు -ప్యాపిలి





ఈనెల 9వ తేదీన డోన్ మండలం కొత్తబుర్జు గ్రామంలో నిర్వహించనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా, డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి శనివారం ప్యాపిలి మండలంలోని వెంగళంపల్లి గ్రామంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కార్యకర్తలు మరియు నాయకులతో ఆయన ముఖాముఖి చర్చించారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు మన ప్రాంతానికి వస్తుండటం శుభపరిణామమని, రైతులందరికీ కొత్త పాస్ పుస్తకాలు అందించే ఈ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వెంగళంపల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, రైతులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి సభను దిగ్విజయం చేయాలని కోరారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, భూ హక్కుల విషయంలో రైతులకు పూర్తి భరోసా కల్పించేందుకే ఈ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టినట్లు ఆయన వివరించారు. “ముఖ్యమంత్రి మన నియోజకవర్గానికి రావడం మనందరికీ గర్వకారణం. ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖాజా పీర్,శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, సుదర్శన్, ప్రసాద్ రెడ్డి, శంకర్, రాంబాబు, రమేష్, సత్యం, రాజశేఖర్, సుంకన్న స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి






**మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు పరీక్షల నిర్వహణ**

**జిల్లా వ్యాప్తంగా 160 కేంద్రాలు - 35,771 మంది విద్యార్థుల హాజరు**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.. జిరాక్స్ సెంటర్ల మూసివేత**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి చిన్న పొరపాట్లు జరగకూడదని, అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో పరీక్షల ఏర్పాట్లపై ఆమె కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.విద్యార్థులకు అసౌకర్యం కలగకూడదు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉదయం 9 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. వసతులు: ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, నిరంతర విద్యుత్, సరైన వెలుతురు ఉండాలి. విద్యార్థులు కింద కూర్చుని పరీక్ష రాసే పరిస్థితి ఉండకూడదని, అందరికీ బెంచీలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. నిబంధనలు: ఇన్విజిలేటర్లు గానీ, విద్యార్థులు గానీ పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకురావడంపై కఠిన నిషేధం విధించారు. గదుల బయట హాల్ టికెట్ నంబర్లు స్పష్టంగా కనిపించేలా అతికించాలని సూచించారు. భద్రత మరియు పర్యవేక్షణ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, 100 మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్క్వాడ్ల తనిఖీ: ఫ్లయింగ్ స్క్వాడ్స్ మరియు సిట్టింగ్ స్క్వాడ్స్ నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. వైద్య సదుపాయం: ప్రతి కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కోసం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా గణాంకాలు (డీఈఓ సుధాకర్ వివరణ): జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ, ఈ ఏడాది జిల్లాలో మొత్తం 35,771 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 33,796 మంది, ప్రైవేట్ విద్యార్థులు 1,975 మంది ఉన్నారు. మొత్తం 160 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 8 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు వివరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, డిపిఓ భాస్కర్, డిటిసి శాంత కుమారి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీపై బహిరంగ సమావేశం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 5 :**

బండి ఆత్మకూరు మండలంలో 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 29-11-25 నుండి27-02-26 వరకు జరిగిన 19వ విడత సామాజిక తనిఖీ కి సంబంధించి గురువారం బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో గాయత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ ప్రిసైడింగ్ ఆఫీసర్ గా ఏపీ డి సాంబశివరావు జిల్లా విజిలెన్స్ అధికారి పరమేశ్వరుడు రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఎస్ఆర్పి చంద్రమోహన్ డి ఆర్ పి సురేష్ పెద్దయ్య సంజన రవికుమార్ సామాజిక తనిఖీ బృందం వారు ఉపాధి హామీ సిబ్బంది సమావేశంలో హాజరయ్యారు 2024 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10.15 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని సమావేశంలో పేర్కొన్నారు. ఇందులో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లకు, సామాజిక బృందం వారు గుర్తించిన అంశాలపై ప్రిసైడింగ్ అధికారులు రికవరీ రూపంలో 13262 రూపాయలు పెనాల్టీ రూపంలో 21 వేల రూపాయల తోపాటు మొత్తం 34,262 రూపాయలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ డాక్టర్ వసుధా రెడ్డితో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖర్చు కోట్లలో- పెనాల్టీ వేలల్లో

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 5:**

ఖర్చు చేసింది మాత్రం కోట్లలో కానీ పెనాల్టీ వేసింది మాత్రం వేళల్లో మాత్రమే! ఇంతకు ఉపాధి పనులకు సంబంధించి అధికారులు ప్రకటించిన లెక్కలు సరైనవేనా? అన్న అనుమానం తలెత్తుతూ ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించి 10.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు ప్రకటించారు. గ్రామాలలో సామాజిక తనిఖీలు నిర్వహించిన అనంతరం గురువారం బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో 19వ సామాజిక తనిఖీలకు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రి అధ్యక్షతన జరుగగా ఇందులో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ తో పాటు జిల్లా విజిలెన్స్ అధికారులు పరమేష్ రెడ్డితో పాటు సామాజిక తనిఖీ బృందం చంద్రమోహన్ సురేష్, పెద్దాయ సంజన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు అధికారులు పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి జరిగిన పనులలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఏ మేరకు పనులు జరిగాయి, జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఏ మేరకు పనులు జరిగాయి అనే విషయాన్ని అధికారులు ప్రకటించలేదు. కేవలం 10.15 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేశామని అధికారులు ప్రకటించారు సామాజిక బృందం గుర్తించిన అంశాల మేరకు టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇంజనీరింగ్ కన్సాలేటెంట్ కు అందరికీ కలిపి 34 262 రూపాయల పెనాల్టీ విధించినట్టు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుండి గురువారం మధ్యాహ్నం ఎంపీడీవో గాయత్రి పేరిట ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకటన తప్పులతడకగా ఉండటంతో ఈ విషయాన్ని ఎంపీ డివో గాయత్రి దృష్టికి తీసుకొని వస్తే, ఈ ప్రకటనతో తనకు ఏమాత్రం సంబంధం లేదని చెప్పుకొచ్చారు. బండి ఆత్మకూరు మండలంలో పెద్దదేవలాపురం, భోజనం,, సంత జుటూరు, పరమటూరు,నారాయణపురం, చిన్నదేవలాపురం, లింగాపురం, గాలి చెన్నయ్యపాలెం,సింగవరం, సోమయాజుల పల్లె,పార్లపల్లె, ఏ కోడూరు,బి కోడూరు, ఈర్నపాడు, కడమల కాలువ, వెంగళ్రెడ్డిపేట గ్రామాలు ఉన్నాయి. అన్ని గ్రామాలలో ప్రతి సంవత్సరం కూలీలు ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఒక్కొక్క గ్రామానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తో పాటు అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కూడా విధులను నిర్వహిస్తూ ఉన్నారు. గ్రామాలలో తప్పుడు రికార్డులను సృష్టించి కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనుల్లో బాగా వెనుకేసుకున్నారని అప్పట్లోనే విమర్శలు వినవచ్చాయి. కోట్ల రూపాయలు పనులు జరిగాయని అధికారులు పేర్కొంటున్నప్పటికీ ఏ శాఖకు ఏ మేరకు ఎంత ఖర్చు చేశారు అన్న విషయాలను పంచాయతీ శాఖ అధికారులు కానీ ఉపాధి హామీ అధికారులు కానీ ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉంది. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏ మేరకు పనులు చేపట్టారు అన్న విషయంపై పంచాయతీరాజ్ అధికారిని చరవాణి ద్వారా సంప్రదిస్తే ఆయన స్పందించలేదు. కోట్ల రూపాయలను ఖర్చు చేశారని అధికారులు పేర్కొంటూ, పెనాల్టీని మాత్రం నామమాత్రంగా వేసి తమ పని సరి అంటూ చేతులు దులుపుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కల్లూరు విద్యార్థుల ఎంపిక

**రేపు కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు**

**మండల విద్యాశాఖ అధికారుల వెల్లడి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ వారోత్సవాలు అత్యంత ఉత్సాహభరితంగా ముగిశాయి. కల్లూరు మండలం నుండి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం. శ్రీనివాసులు మరియు జి. వనజ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ముగిసిన మండల స్థాయి పోటీలు: స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, మరియు నూతన సాంకేతికత వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. రేపే జిల్లా స్థాయి పోటీలు: మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, శుక్రవారం (రేపు) ఉదయం 9 గంటలకు కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల (ಸಾಜಾ) ప్రాంగణంలో నిర్వహించబోయే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో పాల్గొంటారు. ఈ పోటీల్లో కూడా మన మండల విద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని అధికారులు ఆకాంక్షించారు. అభినందనల జల్లు: జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలను, వారికి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులను ఎంఈఓలు శ్రీనివాసులు, వనజ కుమారి అభినందించారు. ఈ ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతుందని వారు పేర్కొన్నారు.

# మహిళా చైతన్యానికి 2కే వాకథాన్ ప్రారంభించిన ఏ ఎస్ పి ఎం జావళి ఐపీఎస్







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నంద్యాల పట్టణ కేంద్రంలో ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా చైతన్యానికి '2కే వాకథాన్ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా జెండా ఊపి వాకథాన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్భంగా ఎం. జావళి ఐపీఎస్ మాట్లాడుతూ ఆడబిడ్డల రక్షణే ప్రథమ కర్తవ్యంగా, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచేందుకు,సమాజంలో మహిళా సాధికారత, భద్రత, సమానత్వం మరియు నాయకత్వ స్ఫూర్తిని ప్రోత్సహించడానికి వాకథాన్ కార్యాక్రమంను పద్మావతి నగర్ ఆర్చ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి తో పాటు ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, ఎన్ సి సి విధ్యార్థులు,కళాశాల విధ్యార్థినులు మరియు మహిళా శక్తిని చాటిచెప్పే శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



# 6వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ. కస్తూరిబా పాఠశాల బేతంచర్ల

**-ప్రిన్సిపాల్ అబిదా బేగం**

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మార్చి 5):**



బేతంచర్ల పట్టణ సమీపంలో ఉన్న కస్తూరిబా పాఠశాల ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ అబిదాబేగం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆమె మాట్లాడుతూ... ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం మార్చి 12, 2026 అని దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 01, 2026 తేదీ వరకు ఉందని ఆమె తెలిపారు. ఎంపిక జాబితా విడుదల ఏప్రిల్ 13, 2026 అని ఆమె అన్నారు. సీట్ల వివరాలు ప్రతి పాఠశాలలో 6వ తరగతిలో 40 సీట్లు వుంటాయని, ప్రస్తుతం చదువుతున్న 5వ తరగతి బాలికలు అర్హులని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం 1,20,000 లోపు మరియు పట్టణ ప్రాంతం 1,44,000 లోపు ఉండాలన్నారు. రిజర్వేషన్ వివరాలు ಶಾಜ 50% (15 సీట్లు), ಶಾಜ 15% (5 సీట్లు), దీజ 29% (10 సీట్లు),మొత్తం 40 సీట్లు ఉన్నాయన్నారు. ప్రవేశ ప్రాధాన్యత బడి బయట ఉన్న బాలికలు అనాథలు / అర్థ అనాథలు, దివ్యాంగులు (ಗ್ರಾಜ) కనీసం 40% వికలాంగత అర్హత కలిగిన బాలికలని ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉచిత నివాసంతో కూడిన నాణ్యమైన విద్యను పొందవచ్చని ఆమె తెలియజేశారు. కాబట్టి మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మట్టి నమూనా పరీక్ష పై విద్యార్థులకు అవగాహన





**సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 5**

మట్టి నమూనా పరీక్షపై సి బెలగల్ గ్రామంలోని పీఎం శ్రీ 2.2 మోడల్ స్కూల్ నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు విద్యార్థులను ఐదు బ్యాచులుగా విభజించి ఒక్కొక్క బ్యాచ్ నందు పది మంది విద్యార్థులతో రైతుల పొలాలలో భూసార పరీక్ష నమూనాలను క్వాటరింగ్ మెథడ్ తో వారిచే తీయించారు. తరువాత విద్యార్థులకు మట్టి పరీక్షల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ విధంగా తీసిన మట్టి నమూనాలను భూసార పరీక్షా కేంద్రాలలో పోషకాల మోతాదులను పరీక్షించి వాటి ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులు వాడాలని రైతులకు సూచించడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యవసాయ అధికారి తమ తల్లిదండ్రులు కూడా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. సేంద్రియ వ్యవసాయాన్ని సాగు చేయాలని సూచించారు. ఎరువు పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వంశి మోహన్ , అధ్యాపకులు యస్. చాంద్ బాషా,స్కూల్ విద్యార్థులు, మరియు వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆసిఫ్ భాషా ఎంపీఈవో వెంకటేశ్వర్లు, రైతులు పక్కిరప్ప, నడిపి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు ఉచిత కంటి ఆపరేషన్

**పేద కుటుంబానికి అండగా నిలిచిన వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్**





**గూడూరు పల్లెవెలుగు మార్చి 5**

గూడూరు మండలం పరిధిలోన చనుగొండ్ల గ్రామంకు చెందిన మహిళలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయించాలని ఎంపీపీ మండల అధ్యక్షురాలు సునీతమ్మ, కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ కోరారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన డాక్టర్ సతీష్ బాధిత మహిళకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, స్వయంగా దగ్గరుండి కంటి ఆపరేషన్ జరిపించారు. పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని, అవసరమైన వారికి మెరుగైన వైద్యసేవలు అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తనకు కంటి చూపు ప్రసాదించిన డాక్టర్ ఆదిమూలపు సతీష్ చల్లగా ఉండాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేలా దేవుడు శక్తి అనుగ్రహించాలని బాధిత కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. డాక్టర్ సతీష్ సహకారానికి మహిళ కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారు :బడుగుల లింగయ్య యాదవ్



సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వరుస దాడులకు పాల్పడుతున్నారని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దాడులు, దౌర్జన్యాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడుతున్నారని అన్నారు.అరాచక శక్తులను ప్రోత్సాహించడం సరికాదు అని వెల్లడించారు రెండేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యం. బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తామంటే సహించేది లేదు అని హెచ్చరించారు.మొన్న 23, నిన్న 9 వ వార్డు ఇలా వరుస దాడులకు పాల్పడటం సరికాదు .స్థానిక మంత్రులు ఆ పార్టీ నాయకులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి అని తెలిపారు.పోలీసులు సరైన విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.దాడులు ఆపకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఉప్పల ఆనంద్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు గౌడ్, మాజీ కౌన్సిలర్లు తాహేర్ పాషా, భత్తుల జానీ, మాజీ సర్పంచ్ శ్యామ్, అమరవాది శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్2026 నోటిఫికేషన్ విడుదల

**విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలి.**

**ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిసెట్2026 ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైనట్లు నంద్యాల జిల్లా పాలిసెట్ సమన్వయకర్త, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి. శైలేంద్ర కుమార్ తెలిపారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న వారు, ఇప్పటికే పదో తరగతి ఉత్తీర్ణులైన వారు లేదా తత్సమాన కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు ఏప్రిల్ 4, 2026 లోపు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 25న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు రుసుమును ఓసి, బిసి అభ్యర్థులకు రూ.400, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.100గా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాది విద్యార్థుల సౌకర్యార్థం నంద్యాల, బేతంచెర్ల, బనగానపల్లె కేంద్రాలతో పాటు కొత్తగా నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ, డోన్ ప్రాంతాల్లో కూడా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. దీంతో జిల్లాలోని విద్యార్థులకు పరీక్ష రాయడం మరింత సులభమవుతుందని తెలిపారు. పాలిటెక్నిక్ విద్య ద్వారా సాంకేతిక రంగంలో మంచి అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాలిసెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి. శైలేంద్ర కుమార్



కోరారు. మరిన్ని వివరాల కోసం జి. సురేష్ బాబు (9912377723) లేదా బి. విష్ణు వర్ధన్ రెడ్డి (9603970847)లను సంప్రదించవచ్చు అని తెలిపారు.

# దొర్నిపాడు మండలంలో 85% శాతముఇంటి పన్ను వసూలు

**దొర్నిపాడు మార్చ్ 5 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలో గల 8400నివాస గృహాలకు కాను 7200 గృహాలు పూర్తి చేశామన్నారు,గురువారం నాటికి 85 శాతం ఇంటి పన్ను వసూలు చేసినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మి రెడ్డి నగర్ గ్రామంలో 95 శాతం పూర్తి చేశామన్నారు, ఇప్పటివరకు11 లక్షల రూపాయలు వసూలు చేసినట్లుఆమె తెలిపారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథం గ్రామాల్లో తిరుగుతూ పనికిరాని ప్లాస్టిక్ వస్తువులతో పాటు ఇతర సామాన్లను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రజలకు



అవసరమైన నిత్యావసర సరుకులను అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు మార్చి చివరి నాటికి పన్ను వసూలు పూర్తి చేస్తామన్నారు,ప్రతి ఒక్కరు ఇంటి పన్ను



చెల్లించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి శివప్రసాద్ పంచాయతీ కార్యదర్శి ప్రజలు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**మార్చ్ 5 పల్లె వెలుగు న్యూస్**

ఈనెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్యం, అరైవ్.. అలైవ్, సంక్షేమం,పిల్లల భద్రత, డ్రగ్స్ అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం విద్య, యువత క్రీడలు, మహిళలు, పర్యావరణం అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 6 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికల కార్యాచరణ అమలు పై రెవెన్యూ, పంచాయతీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, సంక్షేమ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విపులంగా దిశానిర్దేశం చేశారు.యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు యూత్ వీక్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి టెలికమ్యూనికేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ-ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ల స్వీకరణ ఉంటుందని, ఇక నుంచి అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు సంక్షేమ గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని, టాస్క్ ద్వారా యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.మున్సిపాలిటీలు, పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రగ్స్ నివారణ, పిల్లల రక్షణ, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా గ్రామసభల్లో చదివి వినిపించాలని, ఇందుకొరకు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రూ.500 లకే గ్యాస్, తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించి గ్రామసభల్లో చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. భూ సేకరణ, అటవీ అనుమతులపై వేగవంతమైన



చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మన ఊరు మనబడి పెండింగ్ బిల్లులపై నివేదిక సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ సిబ్బందికి ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో చేపట్టనున్న కార్యక్రమాలపై వివరించాలని సూచించారు. జరిగిన కార్యక్రమాల పై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. యూరియా యాప్ వినియోగం తదితర అంశాలపై రైతులతో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి. నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజక వర్గాన్ని వ్యవసాయంలో సస్యశ్యామలం చేస్తాము

రెడ్లకుంట ఎత్తిపోతల ప్రాజెక్టును మే నెల చివరి వరకు నిర్మాణ పనులను పూర్తి చేయాలి: ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రెడ్లకుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడవద్దని మే నెల చివరి వరకు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను ,కాంట్రాక్టర్ లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పాలేరు వాగుపై రెడ్లకుంట వద్ద నిర్మిస్తున్న రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను అధికారులతో కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. తదుపరి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాల ప్రజలకు మేలు చేసేందుకే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజక వర్గంలో పలు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల ప్రాజెక్టులు చేపట్టామని, రెడ్ల కుంట వద్ద రూ.14 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామని , ఈ పథకం ద్వారా నల్లబండగూడెం, కాపుగల్లు, రెడ్ల కుంట పరిధిలో 4,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని అలాగే గ్రామాలలో త్రాగునీరు కూడ అందించడం జరుగుతుందని, ప్రాజెక్టు భూసేకరణ నిమిత్తం 3 ఎకరాల 39 కుంటల భూమి సేకరించి రైతులకు 2 కోట్లు చెల్లించనైనదని, ఈ ఖరీఫ్ సీజన్లో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో అత్యధిక వరి పంట పండి రికార్డ్స్ సృష్టించినదని, మొత్తం 72 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండినదని, రైతుల నుండి కొనుగోలు, బోనస్ మొత్తము కలిపి రూ.19,800 కోట్లు చెల్లించామని, తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించి గ్రామసభల్లో చదివి వినిపించాలని సూచించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. భూ సేకరణ, అటవీ అనుమతులపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మన ఊరు మనబడి పెండింగ్ బిల్లులపై నివేదిక సమర్పించాలని డిఈఓను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ సిబ్బందికి ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో చేపట్టనున్న కార్యక్రమాలపై వివరించాలని



సూచించారు. రాజకీయాలకు అతీతంగా కోదాడ, హుజూర్నగర్ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. విద్య, వైద్య, సంక్షేమ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ, రమేష్,ఆర్డిఓ సూర్య నారాయణ, నీటిపారుదల అధికారులు, గుత్తందారులు, అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో ఒప్పందం భారత మార్కెట్‌ను అప్పగించటమే

పల్లె వెలుగు మార్చి 5

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికా భారత్ ద్వైపాక్షిక అగ్రిమెంటు కుదిరిందని ఏకపక్షంగా ప్రకటించారు. దానిపై మన ప్రధానమంత్రి నోరు విప్పడం లేదు. ఇది అమెరికాకు లొంగుబాటును తెలియజేస్తుంది. ఒకవైపు పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా పార్లమెంటుకు సైతం చెప్పకపోవడం దారుణం. ఈ ఒప్పందం అమెరికాకు మంచి లాభదాయకమని, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు, 140 కోట్ల ప్రజల భారత మార్కెట్ దొరికిందని, అమెరికా వస్తువులను, పంటలను అమ్ముకోవడానికి, ప్రజా ధనాన్ని అమెరికాకు తరలించుకు పోవడానికి మంచి అవకాశమని అమెరికా వ్యవసాయ శాఖ కార్యదర్శి బ్రూక్ రోలిన్ హర్షం ప్రకటిస్తున్నారు. కాకపోతే మన వాణిజ్యమంత్రి పీయుష్ గోయల్ మాత్రం వాస్తవాలు చెప్పకుండా పిల్లిమొగ్గలు వేస్తున్నారు. ఆయన మాటలు అమెరికాకు లొంగుబాటును తెలియజేస్తున్నాయి. ఇది మన భారతదేశానికి అవమానకరం. మన రైతాంగానికి నష్టదాయకం. ఈ అగ్రిమెంట్లో మూడు ప్రధాన అంశాలు ఉన్నాయి. 1.అమెరికా నుండి దిగుమతి చేసుకునే పారిశ్రామిక వస్తువులు, వ్యవసాయ సరుకులపై ఆంక్షలు తొలగించాలి. సుంకాలు పూర్తిగా తొలగించాలి. 2. రష్యా నుండి చౌకగా లభ్యమయ్యే ముడి చమురు కొనడం మానివే+యాలి 3. అమెరికా నుండి ఏటా 9.1 లక్షల కోట్ల విలువైన విమాన, ఇంధన ఉత్పత్తులు, విలువైన లోహాలు, వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవాలి. ఈ ఒప్పందం ప్రకారం మన దేశం దిగుమతి చేసుకునే పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగిస్తారు. గోధుమలు, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు, కూరగాయలు ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, పాల పదార్థాలు దిగుమతి అవుతాయి. అమెరికాలో ప్రతి రైతుకు సగటున 21 లక్షల 56 వేల రుపాయలు సబ్సిడీ ఇస్తారు. మన దేశంలో రైతులకు ఇస్తున్న సబ్సిడీలు రూ.20 వేలు మాత్రమే. అది కూడా కౌలు రైతులకు ఇవ్వటం లేదు. రైతులు చెల్లిస్తున్న పన్నుల లెక్క తీస్తే రైతులే ఎదురు చెల్లిస్తున్నారు. మన రైతులు అమెరికా చౌక దిగుమతులతో పోటీ పడలేరు. పత్తి, గోధుమ పాడి ఉత్పత్తులతో మన దేశం స్వయం సమృద్ధి కలిగి ఉంది. అయినా అవన్నీ దిగుమతి అవుతాయి. చౌకగా వచ్చే అమెరికా పంటలతో మన రైతుల పంటల ధరలన్నీ పడిపోతాయి. ఉదాహరణకు గత సీజన్‌లో పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం పన్ను తగ్గించడంతో కంపెనీలన్నీ అమెరికా పత్తిని దిగుమతి




చేసుకొని మన రైతులు దగ్గర మద్దతు ధర కన్నా క్వింటాలుకు రూ.2 వేలు తక్కువకు కొన్నారు. మన పత్తి రైతాంగం అప్పులపాలయ్యారు. ఈ అగ్రిమెంట్ అమలులోకి వస్తే మన దేశంలో పంటలు పండించే 11 కోట్ల రైతుల కుటుంబాలు, పాడిపై జీవించే 9 కోట్ల కుటుంబాలు దివాళా తీయాల్సిందే. ఈ ఒప్పందం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి అయ్యే పంటల పైన, వస్తువుల పైన, 2.5 శాతంగా ఉన్న పన్నులు 18 శాతం పెరుగుతాయి. అక్కడ పన్నులు పెరగడంతో ఇక్కడ ఎగుమతి దిగుమతి వ్యాపారులు ధరలు తగ్గించివేస్తారు. గత ఏడాది సుంకాలు పెరిగాయనే పేరుతో మనం ఎగుమతి చేసే మిరపకాయలు, రొయ్యలు, పొగాకు, శనగలు, మామిడి గుజ్జు ధరలు ఎలా పడిపోయాయో తెలిసిందే. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఒప్పందం ప్రకారం మన దేశం రష్యా నుండి ముడి చమురు దిగుమతి చేసుకోరాదు. అమెరికా నుండి దిగుమతి చేసుకోవాలి. అమెరికా ముడి చమురు 20 శాతం ధర ఎక్కువ. దీనివల్ల పెట్రోల్, డీజిల్ ఆయిల్ ధరలు పెరిగిపోతాయి. ఫలితంగా ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పవర్ స్ప్రేయర్లు, అన్నిటి ఖర్చులు, అద్దెలు పెరిగిపోతాయి. రవాణా చార్జీలు పెరిగిపోతాయి. మన రైతాంగానికి పెట్టుబడి పెరిగి వ్యవసాయం మరింత భారంగా మారుతుంది. ఇప్పటికే మన ప్రభుత్వం యూరోపియన్ యూనియన్ తోను, బ్రిటన్ తోను ఒప్పందాలు చేసుకుంది. ఆ అగ్రిమెంట్లు ప్రకారం ప్రాసెసింగ్ ఆహార వస్తువులపై పన్నులు పూర్తిగా తొలగించారు. గొర్రె మాంసంపై పన్ను పూర్తిగా తొలగించారు. పండ్లు, కూరగాయలు, చింతపండు, మామిడికాయలు, మామిడి గుజ్జు, అరటిపళ్ళు, యాపిల్ పళ్ళు, సీతాఫలాలు, పుచ్చకాయలు, కోకో, బీన్స్, మొక్కజొన్న, బియ్యపు నూక, తేనె తదితర వస్తువులన్నీ దిగుమతులలో ఉన్నాయి. కార్పొరేట్ కంపెనీలు అమెరికాకు మాత్రమే పరిమితం కాదు. పెట్టుబడిదారీ దేశాలన్నిటిలో బ్రాంచీలు, భాగస్వామ్యాలు కలిగి ఉంటాయి. ఎక్కడైనా, ఎప్పుడైనా వారంతా దేశాలను దోచుకోవడానికి ఏకమవుతుంటారు. ఈ అన్ని దేశాల నుండి ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు వచ్చి పడితే మన రైతాంగం పరిస్థితి ఏమిటి? ఇప్పటికే పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పులు పాలై ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్యలపాలవుతున్నారు. అమెరికా యూరోపియన్ యూనియన్ దేశాల దిగుమతుల వల్ల మన దేశ పరిశ్రమలకు ఏమైనా లాభమా అంటే అదీ లేదు. మన గార్మెంట్ పరిశ్రమ అమెరికా పత్తితో తయారుచేసిన బట్టలనే ఎగుమతి చేయాలని అంటున్నారు. ఆటోమొబైల్ దిగుమతులపై పన్నులు 110 శాతం నుండి 40 శాతం తగ్గించారు. దిగుమతుల ఫలితంగా మన పరిశ్రమ మనుగడ కష్టంగా మారుతుంది. ఎథనాల్‌పై పన్ను 150 శాతం నుండి 40 శాతానికి తగ్గించారు. దిగుమతుల వల్ల మన చెరుకు పరిశ్రమ దెబ్బతింటుంది. మన దేశంలో ఆటోమొబైల్, చక్కెర, వస్త్ర పరిశ్రమలు మూతబడతాయి. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాక పోగా ఉన్న ఉద్యోగాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. మన ప్రభుత్వం అమెరికా యూరోపియన్ యూనియన్ దేశాల కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులు స్వేచ్ఛగా అమ్ముకోవటం కోసం మార్కెట్లు చట్టాన్ని సవరించింది. కార్పొరేట్ కంపెనీలు ఎక్కడో ఒక చోట రిజిస్ట్రేషన్ చేసుకొనే వెసులుబాటు కల్పించింది. దేశమంతటా అన్ని మార్కెట్లలో వ్యాపారం సాగించుకోవచ్చు. ఆ యా కంపెనీల వస్తువుల నాణ్యతకు మన దేశపు సర్టిఫికేషన్ అవసరం లేదు. వారి స్వయం సర్టిఫికేషన్ ఉంటే చాలు. ఇప్పటివరకు విత్తన కంపెనీలు నాసిరకం విత్తనాలు లేదా క్రిమిసంహారకాలు సరఫరా చేస్తే కేసు పెట్టడం, నష్టపరిహారం రాబట్టడం ఉన్నది. ఆ నిబంధనలను ఇప్పడికే మన ప్రభుత్వం సడలించింది. అమెరికన్ కంపెనీలు మన సహకార సంఘాలలో ఎఫ్‌పిఓల లోను వారి ఎజెంట్లను రిక్రూట్ చే+యవచ్చు, చైర్మన్లుగా చేయవచ్చు. అందుకు అనుకూలంగా మన కేంద్ర ప్రభుత్వం మార్కెట్ల చట్టాన్ని, విత్తన చట్టాన్ని, సహకార చట్టాలను సవరించింది మన వ్యవసాయ రంగాన్ని అమెరికన్ కంపెనీలకు హారతి పళ్ళెంలో పెట్టి ఇవ్వటానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ విధానాలను అడ్డుకట్ట వేయాల్సి ఉంది. ద్వైపాక్షిక అగ్రిమెంట్‌పై మన దేశాన్ని సంతకం చేయనీయకుండా ఒత్తిడి చేయాల్సి ఉంది. అందుకుగాను గ్రామ గ్రామాన రైతులందరూ పోరాటానికి సంసిద్ధం కావాల్సిన అవసరం ఉంది.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఘనంగా 'దావత్-ఏ-ఇఫ్తార్'







**నందమూరి నగర్, వైయస్సార్ నగర్ లోని పలు మసీదుల్లో ఇఫ్తార్ విందులు.**

**ముఖ్య అతిథిగా హాజరై విందును ప్రారంభించిన యువనేత ఎన్ఎండి ఫయాజ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సౌజన్యంతో నంద్యాల పట్టణంలో ఇఫ్తార్ విందులు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం (మార్చి 5వ తేదీ) సాయంత్రం పట్టణంలోని పలు మసీదులలో ముస్లిం సోదరుల కోసం 'దావత్-ఏ-ఇఫ్తార్' (ఇఫ్తార్ విందు) ఏర్పాటు చేశారు. నందమూరి నగర్, వైయస్సార్ నగర్‌లోని మస్జిద్-ఏ-ఉస్మాన్ ఘని, మస్జిద్-ఏ-నియామత్ లతో పాటు మస్జిద్-ఏ-కరీం లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మసీదులలో ప్రార్థనలు ముగిసిన తర్వాత ఫయాజ్ ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ ఈ పవిత్ర మాసంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు, మరాఠీ సూరి , అడ్వకేట్ నందం బాబురావు , ప్రసాద్ రెడ్డి, అంజాద్ భాషా సిద్ధికి , మహేష్ స్థానిక టిడిపి నాయకులు, మసీదు కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

పల్లె వెలుగు

కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు.
ముఖ్యమంత్రి, మంత్రుల సమక్షంలో కార్యక్రమం.
అభినందనలు తెలిపిన నాయకులు. తెలంగాణ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమం గురువారం జరిగింది. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. నామినేషన్ కార్యక్రమంలో నాయకులు ఇద్దరు అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని రాజ్యసభలో సమర్థంగా ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు పోటీ చేస్తున్న అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డికి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

# వైభవంగా జరిగిన గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం



పల్లె వెలుగు మార్చి 5

గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ ఆశీస్సులు ప్రజలందరూ పై ఉండాలి: పటేల్ రమేష్ రెడ్డి గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 10వార్డు కుప్పిరెడ్డిగూడెం లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయం లో గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. లక్ష్మీ తిరుపతమ్మ-గోపయ్యల కల్యాణం అత్యంత అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ప్రత్యేక వేదికలపై ఉత్సవ విగ్రహాలతో వేదమంత్రాల నడుమ, వేలాది మంది భక్తుల సమక్షంలో ఈ కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ తల్లిని ప్రత్యేకంగా కోరారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య అనుగ్రహం ప్రతి ఇంట్లో వెల్లివిరియాలని, అందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎంకటి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి:కలెక్టర్



పల్లె వెలుగు మార్చి 5

మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో వసతి, సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం బాలికల రెసిడెన్షియల్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్,కిచెన్ షెడ్, లైబ్రరీ, కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ రూమ్ లో విద్యార్థులకు వడ్డించుటకు తయారుచేసిన భోజనం, పప్పు, కూరలు, సాంబారు పరిశీలించారు, కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు, వంట సామాన్లు, కూరగాయలు వెలుతురు తగిలే విధంగా పైన టేబుల్ మీద ఉంచుకోవాలని అన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అన్నారు. తదుపరి విద్యార్థులతో మాట్లాడారు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు కలెక్టర్ ల్యాబ్, బిల్డింగ్, డైనింగ్ టేబుల్, బెడ్స్ పిల్లలు చైతర వసతులు కల్పించాలని కోరారు. కళాశాలలో ఫిర్యాదులు బాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ సక్రమంగా చేయాలి

**అర్బన్ మరియు రూరల్ తాసిల్దార్ శ్రీనివాసులు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రూరల్ తాసిల్దార్ పది రోజుల సెలవుపై వెళ్లడంతో రూరల్ ఇంచార్జ్ తాసిల్దార్‌గా సత్య శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే పట్టణ తాసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ప్రస్తుతం పట్టణంతో పాటు రూరల్ తాసిల్దార్ బాధ్యతలను కూడా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సత్య శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ మరియు రూరల్ పరిధిలో ఉన్న రేషన్ డీలర్లు కార్డు దారులకు నిత్యావసర సరుకులను సక్రమంగా, పారదర్శకంగా పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేషన్ పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు కూడా ఎక్కడైనా రేషన్ పంపిణీలో సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎంపీ శబరి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి5:**

నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ శబరి ఆత్మకూరు మాజీ సర్పంచ్ అక్తర్ బి ని పరామర్శించారు. హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్బి కి మేజర్ సర్జరీ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ శబరి గురువారం హైదరాబాద్ చేరుకొని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి అక్త ర్ బి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానాకు స్వయానా తల్లి అయిన అక్తర్ బి త్వరగా కోలుకోవాలని ఎంపీ శబరి ఆకాంక్షించి మోమిన్ షబానాకు మనోధైర్యం కల్పించారు.

## ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో పెట్రో భయాలు



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. చర్చలు జరుగుతున్న వేళ అనూహ్యంగా అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి ప్రస్తుతం గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) దేశాలంతటా వ్యాపించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, మంగళవారానికి పది డాలర్లపైన పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల (2 బిలియన్ డాలర్లు) అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్ల)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం నాడు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. ఈ పరిణామాల నేపథ్యంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అమెరికా ఒత్తిడికి లొంగి, తక్కువ ధరకు లభించే రష్యా చమురు దిగుమతులను భారీగా తగ్గించేందుకు అంగీకరించిన విషయం తెలిసిందే. దీంతో రష్యా నుండి రోజుకు సుమారు 20 లక్షల బ్యారెళ్ల మేరకు వచ్చే దిగుమతులు 10 లక్షల బ్యారెళ్లకు తగ్గాయి. అమెరికాకు ఇచ్చిన హామీ ప్రకారం రానున్న రోజుల్లో దీనిని మరింతగా తగ్గించాల్సి ఉంది. ఈ నిర్ణయంపై అప్పట్లో ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తినా కేంద్రం పట్టించుకోలేదు. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి.

# ఆశా వర్కర్లకు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి

**సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు.**

**కేసముద్రం, మార్చి 05**

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా సమావేశం నిర్వహించగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ కింద దేశ వ్యాప్తంగా 10 లక్షల మంది 20 సంవత్సరాల నుండి ఆశ వర్కర్లుగా, చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు, ప్రజారోగ్య వ్యవస్థకు ఆశ వర్కర్లే వెన్నుముక లాగా వివిధ అనారోగ్య కారణాల బారిన పడిన వారందరికీ సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు గంటలకే సబ్ సెంటర్లకు వెళ్లి, గ్రామాలలో, వీధులలో సర్వే నిర్వహించి మళ్లీ రాత్రి కూడా డెలివరీ కేసులను ప్రభుత్వ దవాఖానలకు తీసుకువెళుతున్న ఆశా వర్కర్లకు గత రెండు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వివిధ సెంటర్లో పని చేస్తున్న ఆశ వర్కర్లకు కొద్ది మందికే వేతనాలు పడ్డాయని మిగతా ఆశ వర్కర్లకు వేతనాలు ఎందుకు పడలేదని అధికారులను ప్రశ్నించారు. 2025 మార్చి 11న పార్లమెంటులో అడిగిన ఒక ప్రశ్నకు లికిత పూర్వక సమాధానంలో ఆశ వర్కర్లకు పారితోషికాలు పెంచినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని, తక్షణమే పెంచిన వేతనాలు ఇవ్వాలని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, స్థిర కనీస వేతనం నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని, రూ.20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రతి ఆశ కార్యకర్తకు ప్రతి నెల 5వ తారీకు లోపు వేతనాలు చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు



(అనుబంధం) కేసముద్రం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా కొండేటి విజయ, కార్యదర్శి పందుల ఉపేంద్ర, కోశాధికారి దారం సుజాత, ఉపాధ్యక్షులు గద్దల కోమల, ముకిడి సుజాత, సహాయ కార్యదర్శిలుగా కాలేపాక అలీమా, పంజాల అమృత, దయ్యాల పుష్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా స్వరూప, అనిత, నాగమణి, సరిత, సువర్ణ, శారద, జ్యోతి, అలిమ, లావణ్య, మల్లీశ్వరి, దేవేంద్ర, సునీత, జ్యోతి, శిరీష, స్పందన, పద్మ లను ఎన్నుకున్నారు.

# రైతు మాధవరెడ్డి మృతి బాధాకరం:మాజీ ఎమ్మెల్యే







**మహానంది, పల్లె వెలుగు**

రైతు మాధవరెడ్డి మృతి చెందడం బాధాకరం అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు.గురువారం మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన రైతు మాధవరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మృతదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు.మృతుని కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, గాజులపల్లె వైయస్సార్సీపి నేత రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు క్రిష్ణారెడ్డి, సాగేశ్వరరెడ్డి, పలువురు పాల్గొని నివాళు లు అర్పించి, సంఘీభావం తెలిపారు.

# శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగం, టిటిడి సమిష్టిగా సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలి :జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్

**ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు :**

**జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**

**ఒంటిమిట్ట పల్లెవెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామనవమి మరియు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్ అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తదితర అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 26న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై, మార్చి 27న ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు





మొదలవుతాయని తెలిపారు. ఏప్రిల్ 1న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పట్టు వస్త్రాల సమర్పణ జరగనుందని చెప్పారు.ఈ సందర్భంగా టిటిడి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం మాట్లాడుతూ, భక్తుల రద్దీ దృష్ట్యా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, గ్యాలరీలు, పార్కింగ్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, అంబులెన్స్ సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా, పుష్పాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులతో జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు శ్రీ మనోహరం, శ్రీ వేంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు శ్రీ రాజేంద్ర కుమార్, శ్రీ సెల్వం, శ్రీ శివప్రసాద్, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శ్రీ జి ఎల్ ఎన్ శాస్త్రి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**ఆదోని మార్కెట్ కమిటీ లో వేరుశనగ పంటకు గిట్టు బాటు ధర కల్పించాలని రైతుల ధర్నా**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మార్కెట్ కమిటీ లో వేరుశనగ పంట గత నాలుగు రోజుల గా ధరలు పడిపోవడంతో రైతులు మార్కెట్ యాడ్ సెక్రటరీ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఆదోని మార్కెట్ యార్డులో గత నాలుగైదు రోజుల క్రితం పదివేల రూపాయలు పలికిన వేరుశనగ ధరలు పడిపోవడంతో రైతులు ఆగ్రహానికి గురై రైతు సంఘం ఆధ్వర్యంలో సెక్రటరీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు, రైతులు మాట్లాడుతూ వ్యాపారస్తులు అందరు కుమ్మక్కై ఉద్దేశపూర్వకంగానే ధరలు





తగ్గించినట్లు ఆరోపించారు. పాసింగ్ విధానం రద్దు చేయాలని అడిగినందుకే వ్యాపారస్తులు ఇలా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోయారు. కావున ప్రభుత్వం వెంటనే జక్కింగ్ చేసుకొని వేరుశనగ పంటకు కనీసం 10 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే టెండర్ అయిన తర్వాత వేరుశనగ కుప్పలు వెడల్పు చేయరాదని డిమాండ్ చేశారు. తూకం వేసే దగ్గర వేమెన్ లు సరిగా ఉండడం లేదన్నారు. ముఖంలో రైతులకు మోసం జరిగే అవకాశం ఉందని అన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదోరి విజయకృష్ణ మరియు సెక్రెటరీ గోవిందు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లింగన్న రామాంజనేయులు, వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పన్ను బకాయిదారులపై చట్టపరమైన చర్యలు తప్పవు
# డీడీఓ వెంకట శేషయ్య హెచ్చరిక

**పోరుమామిళ్ల, మార్చి 5 (పల్లె వెలుగు)**

పంచాయతీలకు సంబంధించిన ఆస్తి పన్ను సహా ఇతర పన్నులను ప్రజలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో బకాయిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బద్వేల్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డీడీఓ) వెంకట శేషయ్య హెచ్చరించారు. గురువారం మండలంలోని పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలలో నిర్వహించిన ప్రత్యేక పన్ను వసూలు డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. పలుచోట్ల బకాయిదారులతో మాట్లాడి వెంటనే పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ ప్రతి పౌరుడు పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను, నీటి పన్ను మరియు ఇతర పన్నులను తప్పనిసరిగా చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం ఈ నెల 10వ తేదీలోపు 100 శాతం పన్ను వసూళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించిందని తెలిపారు. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ప్రతిరోజూ దీనిపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని వెల్లడించారు. పంచాయతీ అభివృద్ధి అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్లను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పన్నులను ఆన్లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలని ప్రజలకు సూచించారు. ఇంటి నుంచే పన్నులు చెల్లించడంతో పాటు రసీదులు కూడా పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఇన్‌చార్జ్ ఈవో కాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళీ (అంకాళమ్మ) బ్రహ్మోత్సవాలు వైభవంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ప్రత్యేక పూజలు





**బద్వేల్, మార్చి5 (పల్లె వెలుగు)**

బద్వేలు నియోజకవర్గంలోని బి.కోడూరు మండలం పరిధిలోని మున్నెల్లి గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున వెలసిన శ్రీ మహంకాళీ (అంకాళమ్మ) ఆలయం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల మూడవ రోజు కలశస్థాపన అలంకారంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీసీ గోవిందరెడ్డి మరియు డాక్టర్ సుధమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి పూలమాలలతో ఘనంగా సత్కారం చేశారు. తదనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ టెంకాయ కొట్టి శుభారంభం చేశారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని, సంప్రదాయాలను తదుపరి తరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం తనకు పవిత్ర ఆనవాయితీగా మారిందని ఎమ్మెల్సీ తెలిపారు. అమ్మవారి కటాక్షం గ్రామ ప్రజలందరిపై ఉండి శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, ఆలయ ధర్మకర్త ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, పులివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యోగానంద రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాల కొండయ్య, పెసల గణేష్, చెన్నకేశవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి సాధ్యం: కేటీఆర్

మూసీ సుందరీకరణపై వ్యాఖ్యలు. హైడ్రా చర్యలపై విమర్శలు?. ప్రభుత్వానికి సవాల్ విసిరిన కేటీఆర్ విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి మరియు సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం కలగకుండా కూడా అభివృద్ధి సాధ్యమని అది నిదర్శనమని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్ ప్రాంతంలో ఉన్న మలినజల శుద్ధి కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం



చేస్తున్న చర్యలకు ఎలాంటి నియంత్రణ లేకుండా పోయిందని విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ సుందరీకరణ పనులకు రూ.1.50 లక్షల కోట్లు అవసరమని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అయితే అదే పనులను రూ.16 వేల కోట్లతోనే పూర్తి చేయవచ్చని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు తక్కువ వ్యయంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లతోనే పూర్తి చేసి చూపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు ఒక్క ఇంటినైనా నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఆయన సవాల్ విసిరారు.

# వైసిపి నాయకులు పీవీ శివరామిరెడ్డి పై కత్తితో దాడి





**ఆళ్లగడ్డ, ప్రతినిధి మార్చి5 పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ తాలూకా వైసిపి నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ శివరామిరెడ్డి పై గురువారం గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేశారు. పట్టణంలోని కాచింతల క్షేత్రానికి వెళ్లే రహదారిలో ఉన్న పీవీఎస్ఆర్ గోడౌన్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. పీవీ శివరామిరెడ్డి తన వేర్ హౌస్ (గిడ్డంగి)లోని కార్యాలయంలో కూర్చొని ఉండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు మాస్క్ పెట్టుకుని శివరామిరెడ్డి పై కత్తులతో దాడి చేయడం జరిగింది. అక్కడ ఉన్న ఆయన సిబ్బంది దాడికి పాల్పడిన వారిని అడ్డుకోవడంతో దాడి చేసిన వ్యక్తులు పరారయ్యారు. దాడిలో గాయపడిన శివరామిరెడ్డిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, తెదేపా నేత ఏవి సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బివి రామిరెడ్డి, వైకాపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి డాక్టర్ శీలం సురేంద్ర రెడ్డి , కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తదితర వైసిపి నాయకులు ఆసుపత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం శివరామిరెడ్డిని మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల ఉదయానంద ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ పీవీ శివరాంరెడ్డిని ఆళ్లగడ్డ సిఐ యుగంధర్, ఎస్సై నగీన లు కలిసి దాడి వివరాలను తెలుసుకున్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ



**కేసముద్రం, మార్చి 05 పల్లె వెలుగు**

పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించాలనే లక్ష్యంతో సహా పాఠ్యాంశం అయిన ఎన్నికల నిర్వహణ పద్ధతిని విద్యార్థులకు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా గురువారం మాక్ ఎలక్షన్ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ తీరు, అభ్యర్థులు నామినేషన్ వేసే పద్ధతి మొదలుకొని ప్రచారం చేయుట, పోలింగ్ నిర్వహణ, ఎన్నికల కౌంటింగ్ మొదలగు అంశాలను ఒక క్రమ పద్ధతిలో నిర్వహించి, విద్యార్థులకు ఎన్నికల విధానాన్ని కళ్ళకు కట్టినట్టుగా నిర్వహించారు. ఈ మాక్ ఎలెక్షన్ లో అభ్యర్థులుగా జాటోత్ శివరాం, బొంపెల్లి శిరీష, ఎండి నఫియా అభ్యర్థులుగా పోటీలో నిలువగా, విద్యార్థులు స్వచ్ఛందంగా ఎన్నికల పద్ధతిలో పాల్గొని మొహమ్మద్ నఫియాను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థి నఫియా కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులకు వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల నిర్వహించిన తీరు నిజ జీవితంలో జరిగే కార్యక్రమాలకు ఒక ప్రాక్టికల్ ఉదాహరణగా ఉంటుందని ప్రధాన ఉపాధ్యాయులు బి.రాజు అన్నారు. చేస్తూ నేర్చుకోవడం ద్వారా ఎప్పటికీ వాళ్ళ మదిలో నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీవిద్య, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-మెట్‌పెల్లిలో విద్యా ప్రమాణాల పరిశీలన**
**-విద్యార్థి చదవలేకపోవడంతో ఆగ్రహం**
**-30 రోజుల్లో మార్పు రావాలని హెచ్చరిక**



జగిత్యాల జిల్లా మెట్‌పెల్లిలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల బోధన పరిస్థితులను పరిశీలిస్తూ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు స్థాయిని పరీక్షించారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సరిగా చదవలేకపోవడం గమనించిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస ప్రాథమిక చదవు నైపుణ్యాలు కూడా రాకపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి సరైన విధంగా చదవడం నేర్పించడం ఉపాధ్యాయుల బాధ్యత అని స్పష్టం చేశారు. పాఠశాలలో బోధన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని చెప్పారు. విద్యార్థులకు ప్రాథమిక చదవు సామర్థ్యాలను పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. 30 రోజులలోగా ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మళ్లీ పాఠశాలను సందర్శించే సమయానికి పరిస్థితి మెరుగుపడకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.

# సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి.. ఎమ్మెల్యే

**కల్వకుర్తి మార్చ్ 5 ప్రతినిధి రామానుజన్ పల్లె వెలుగు దినపత్రిక:**



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈజీఎస్ నిధులతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణాలు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మరియు వివిధ మండలాల ముఖ్య నాయకులు, పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఎంపీ ఓలు, ఏపీఎం మరియు ఏపీవోలు, వివిధ శాఖల అధికారులు వెల్దండ ,కల్వకుర్తి ,చారగొండ మండలాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌కు దేవతావస్త్రాల ప్రధాని పీఠం



**(పల్లె వెలుగు):**

సామాజిక మాధ్యమాలు చూస్తుంటే న్యూస్ పేపర్‌లోని ఒక వార్తపై ఒకరు పెట్టిన పోస్ట్ ఆసక్తిగా అనిపించింది. హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'దేశం కోసం మీరు ప్రధాన మంత్రి పదవి చేపట్టాలి' అని రేవంత్‌రెడ్డి పట్టుపట్టారట. 'నేను సీఎంగా కాదు.. పార్టీ కార్యకర్తగా అడుగుతున్నాను' అని ఆయన బతిమిలాడితే ఎట్టకేలకు రాహుల్ గాంధీ సరే అన్నారట. ఇది ఆ వార్త సారాంశం. అచ్చం న్యూస్ పేపర్లలో ప్రచురించినట్టే రాజకీయ పార్టీలు కొన్ని బోగస్ వార్తలు ప్రచారంలోకి తీసుకురావడం ఎక్కువైంది. కాబట్టి ఈ వార్త కూడా అలాంటిదే అనిపించి, ఆ వార్త గురించి 'గ్రోక్' అనే కృత్రిమ మేధను అడిగితే ఎవరో వ్యంగ్యంగా అలా తయారుచేసి ఉండవచ్చునని సమాధానం చెప్పింది. ఆ తర్వాత ఇంగ్లీష్ పేపర్లలో కూడా ఆ వార్త వచ్చినట్టు కనిపిస్తే వాటిని ముందేసుకుని చూస్తే.. ఆ వార్త వ్యంగ్యంగా ఎవరో తయారు చేసింది కాదు.. కాంగ్రెస్ పార్టీనే అన్ని పత్రికలకు చెప్పి రాయించిందని తేలింది. ఈ వార్తను చివరకు కృత్రిమ మేధ 'గ్రోక్' కూడా వ్యం గ్యంగా రాశారనే చెప్తున్నదంటే ఆ పార్టీ తీరు ఎంత హాస్యాస్పదంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ప్రధానమంత్రి పదవి చేపట్టాలని రాహుల్ గాంధీని రేవంత్‌రెడ్డి బతిమిలాడి ఒప్పించడం, దానికి సరేలే అని ఆయన ఒప్పుకోవడం చూస్తుంటే.. కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో 'ప్రధాని అనే ఓ కుర్చీ సిద్ధం చేశారు.. రాహుల్‌ను ఆ కుర్చీలో కూర్చోబెట్టడమే తరువాయి' అన్నట్టుగా ఉన్నది. ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు తలచుకుంటే వెయ్యి కోట్ల రూపాయలు ఇచ్చే సత్తా ఉన్నదని రేవంత్ బహిరంగంగానే ప్రకటించారు. ఒకరిని తిట్టాలన్నా, పొగడ్తలతో ముంచెత్తాలన్నా తెలుగుదేశం పార్టీ నాయకుల తర్వేతే ఎవరైనా! రాహుల్ గాంధీని బీజేపీ వాళ్లు 'పప్పు' అని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే మీడియా సమావేశాల్లో రాహుల్ గాంధీని 'పప్పు' అని ఎక్కువగా ప్రచారం చేసింది రేవంత్‌రెడ్డే. తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా రేవంత్ ఉన్నప్పుడు రాహుల్ గాంధీని 'పప్పు' అని, సోనియా గాంధీని 'బలిదేవత' అని విమర్శించేవారు. గతంలో ప్రధాన మంత్రి పదవి చేపట్టేందుకు సోనియా గాంధీ సిద్ధమైన తర్వాత విదేశీ వనిత ఆ పదవిని చేపట్టడం రాజ్యాంగ వ్యతిరేకమని సుబ్రహ్మణ్యస్వామి కేసు వేయడం, సోనియా ప్రధాన మంత్రి పదవి చేపడితే గుండు గీయించుకుంటానంటూ సుష్మా స్వరాజ్ తెలిపిన నిరసనల మధ్య సోనియా వెనుకడుగు వేయాల్సి వచ్చింది. అప్పుడు సోనియా 'త్యాగం' పేరిట సమావేశం నిర్వహించారు. ఆ సభలో తలలు పండిన సీనియర్లు అందరూ సోనియా గాంధీ 'త్యాగాన్ని' వేనోళ్ల పొగిడారు. టీడీపీ ఫైర్‌బ్రాండ్‌గా పేరుపొంది, కాంగ్రెస్‌లో చేరిన రేణుకా చౌదరి సోనియా గురించి ఏమీ చెప్పకుండా మైకు పట్టుకొని బోరున విలపించారు. సభలో ఉన్న కొందరు దిగ్గజ నేతలు సైతం ఈ హఠాత్పరిణామానికి 'ఔరా' అని ఖంగుతిన్నారు. ఆ ఒక్క ఎత్తుగడతో రేణుకా చౌదరి కాంగ్రెస్‌లో తన స్థానాన్ని సుస్థిర పరుచుకున్నారు. దేశంలో కాంగ్రెస్ హవా సాగినన్ని రోజులు ఆమె కీలక స్థానంలో ఉన్నారు. 'పోకిరి' సినిమాలో 'ఎప్పుడొచ్చామన్నది కాదు.. బుల్లెట్ దిగిందా లేదా అనేది ముఖ్యం' అనే పూరి జగన్నాథ్ డైలాగ్‌లా అప్పుడు రేణుకా చౌదరిలానే ఇప్పుడు రేవంత్‌రెడ్డి అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకుంటున్నారు. తలలు పండిన కాంగ్రెస్ నాయకులను మించి రాహుల్‌ను ప్రధాని అని ప్రచారం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో రేవంత్‌రెడ్డికి తెలియదా? రెండున్నరేండ్ల కాలం గడిచిపోయింది. మిగిలిన సగం కాలం పూర్తిచేసుకోవడంపైనే తన దృష్టి ఉంటుంది కానీ, రాహుల్ భవిష్యత్తు మీద కాదు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 99 స్థానాల్లో విజయం సాధించింది. మైనారిటీ ఓట్ల వల్ల ఆ మాత్రమైనా సాధ్యమైంది. దేశంలో 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు ఉంటే.. కేవలం కర్నాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లోనే కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. రెండే రెండు పెద్ద రాష్ట్రాలు కర్నాటక, తెలంగాణ. రెండున్నరేండ్ల పాలనలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ బోలెడు వ్యతిరేకతను మూటగట్టుకుంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 21.19 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీకి 36.56 శాతం ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత జరిగిన పలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తన బలాన్ని క్రమంగా కోల్పోయింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన 99 సీట్లల్లో సింహభాగం కర్నాటక, తెలంగాణ, కేరళ నుంచి మాత్రమే వచ్చాయి. 2024 ఎన్నికల్లో అంతో బలంగా ఉన్న రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతూ వస్తున్నది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో మైనారిటీ ఓట్లు ఎంఐఎంకు, కొత్తగా ఏర్పడిన ఇస్లాం పార్టీకి వెళ్లాయి. దీనివల్ల కాంగ్రెస్ ఓటు బ్యాంకుకే భారీ గండిపడింది. ఈ నేపథ్యంలో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మైనారిటీ ఓట్లలో గండిపడడం ఖాయం. గత ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ వద్ద నిరుద్యోగులతో గంటల తరబడి సమావేశాలు నిర్వహించి 'మీకు అండగా నేను ఉన్నాను. ఎప్పుడు పిలిచినా వస్తాను' అని నమ్మబలికారు. ఇప్పుడేమో హైదరాబాద్‌కు రాహుల్ వస్తే చాలు.. అశోక్‌నగర్‌లో ఆంక్షలు విధిస్తున్నారు. 'ఆరు గ్యారంటీలకు నాది హామీ' అని రాహుల్, ప్రియాంక మాటలు చెప్పారు. అధికారంలోకి వచ్చాక హామీల సంగతి మరిచిపోయారు. రెండున్నరేండ్లయినా గ్యారెంటీల అమలు సంగతి ఎలా ఉన్నదని రాహుల్ సమీక్ష జరపలేదు. 'కప్పం కడితే చాలు.. ఏమైనా చేసుకోండి' అన్నట్టుగా ఉన్నది రాహుల్ తీరు. కాంగ్రెస్ సరార్ ఖమ్మంలో పేదల ఇండ్లు కూల్చి, వారి బతుకులను రోడ్డుపాలు చేసింది. ఈ హృదయవిదారకమైన బుల్డోజర్ అరాచకంపై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. కానీ 'మొహబ్బత్‌కే దుకాణ్' అంటూ తిరిగిన రాహుల్ గాంధీ మాత్రం అస్సలే స్పందించడం లేదు. 'నన్ను కోసినా రూపాయి రాదు' అంటూ ప్రకటించిన రేవంత్‌రెడ్డి.. గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్లు సమకూర్చడానికి తామంతా సిద్ధమని ప్రకటించారు. ప్రజలు ఎలాపోతేనేం, పదవిని కాపాడుకోవడానికి గాంధీ కుటుంబం ముఖ్యమని సీఎం చెప్తున్నారు. తెలంగాణకు కాంగ్రెస్ రెండున్నరేండ్లలో ప్రజలకు క్రమంగా దూరమవుతున్నది. అదే సమయంలో గాంధీ కుటుంబానికి ఆయన చేరువవుతున్నారు. కాదు.

## జలాశయాలతో చెలగాటం -నీటిగోసతో అలమటించే కరవు



నేలకు జలకళ తెచ్చి, దండగన్న సాగును పండుగలా మార్చేందుకు కేసీఆర్ చేసిన మేధోమథనం ఫలితంగా ఆవిర్భవించిన కాళేశ్వరం జలాశయాలతో కాంగ్రెస్ ఆటలాడుకుంటున్నది. సాకులతో పడావు పెట్టింది. చివరకు మరమ్మతులు చేసి ఉపయోగించుకుంటామని అంటున్నప్పటికీ అది జరిగేందుకు మరో రెండేండ్లు పట్టవచ్చు. నీటిగోసతో అలమటించే కరవు నేలకు జలకళ తెచ్చి, దండగన్న సాగును పండుగలా మార్చేందుకు కేసీఆర్ చేసిన మేధోమథనం ఫలితంగా ఆవిర్భవించిన కాళేశ్వరం జలాశయాలతో కాంగ్రెస్ ఆటలాడుకుంటున్నది. సాకులతో పడావు పెట్టింది. చివరకు మరమ్మతులు చేసి ఉపయోగించుకుంటామని అంటున్నప్పటికీ అది జరిగేందుకు మరో రెండేండ్లు పట్టవచ్చు. ఈలోగా ఇసుక మాఫియా ఇష్టారాజ్యాన్ని చెలాయించేందుకు సర్కార్ ద్వారాలు తెరుస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని బరాజ్‌ల భద్రతను కూడా ప్రభుత్వం గాలికి వదిలేసింది. జలాశయాల్లోని ఇసుకను తరలించే ముఠాలతో చేతులు కలిపి ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నది. అధికారం అండ ఉంటే ఆపేది ఎవరు అన్న రీతిలో ఇసుక మాఫియా యథేచ్ఛగా వ్యవహరిస్తుండటం గమనార్హం. బరాజ్‌ల భద్రత రీత్యా పెద్దఎత్తున ఇసుక తరలింపు ఆమోదయోగ్యం కాదనేది తెలిసిందే. అన్నారం బరాజ్ నుంచి ఇసుక తీయడానికి మైనింగ్ కార్పొరేషన్ టెండర్లు పిలువడం దుర్మార్గం. బరాజ్ మనుగడను కూడా ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ పాలకుల వైఖరి కుట్రపూరితంగా కనిపిస్తున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన ఘటనపైనా అనుమానాలున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వివిధ బరాజ్‌ల వద్ద ఇసుక తోడటం ద్వారా వాటి మనుగడకు ముప్పు తీసుకొచ్చే చర్యలు చేపడుతున్నారని అనుమానం. ఇంతకూ ఇసుక తొలగింపు ఎందుకు జరుగుతున్నది అనేది పరిశీలిస్తే మనకు ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. 'తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసం' అన్న చందంగా నీటిపారుదలశాఖ వింత సమాధానం చెప్తున్నది. అన్నారం బరాజ్ పియర్స్, ఫ్లోర్ భాగాల పరీక్షల కోసం ఇసుకను తొలగిస్తున్నామని ప్రకటించింది. రోజుకు 700 లారీల ఇసుకను యథేచ్ఛగా మార్కెట్‌కు తరలిస్తూ జేబులు నింపుకొంటుండటం వైపరీత్యమే. కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన తర్వాత వాగులను అడ్డాగా చేసుకుని అక్రమార్కులు బరితెగిస్తున్నారు. గత ప్రభుత్వం వాగులపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లను ఇసుక కోసం దుండగులు పేల్చివేస్తున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. చెక్‌డ్యామ్‌ల కూల్చివేతపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. చెక్‌డ్యామ్‌లు కూల్చివేతలపై నీటిపారుదల శాఖ అధికారులు ఫిర్యాదు చేయడానికి వెళ్తే పోలీసులు కనీసం స్పందించని ఉదంతాలు చూశాం. పోలీసులపై పైస్థాయి నుంచి ఒత్తిడి వస్తున్నదని, ఇసుక మాఫియాకు పెద్దలు కొమ్ముకాస్తున్నారనేది బహిరంగ రహస్యమే. ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించి, నిజాలు నిగ్గు తేల్చకపోవడంతో ఈ తరహా ప్రచారానికి బలం చేకూరుతున్నది. కూలిన చెక్‌డ్యామ్‌ల తీరు చూస్తుంటే వాటిని కుట్రపూరితంగా పేల్చివేసినట్టు స్పష్టమవుతున్నదని 'వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరొందిన రాజేంద్రసింగ్ క్షేత్రస్థాయి పరిశీలన చేసిన తర్వాత తెలిపారు. ఇరిగేషన్ నిపుణులు కూడా ఇదే వాదనను పలుసార్లు తేల్చిచెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతీ వర్షపు నీటిబొట్టును ఒడిసిపట్టి రైతులకు అందించాలనే సంకల్పంతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా మానేరు, మున్నేరు, ఆకేరు, పాలేరు, స్వర్ణ, పెద్దవాగు, కూడవెల్లి, చలివాగు, నారింజవాగు, బొగ్గులవాగు వంటి పలు ముఖ్యమైన వాగులపై 1100 చెక్‌డ్యామ్‌లు నిర్మించింది. ఒక్క మానేరు నదిపైనే 114 చెక్‌డ్యామ్‌లు వెలిశాయి. మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టులతో వీటిని అనుసంధానం చేసి, క్రమం తప్పకుండా నీటిని విడుదల చేసింది. కానీ కాంగ్రెస్ సర్కారు రాక ఇసుక మాఫియాకు పండుగలా మారింది. చెక్‌డ్యామ్‌ల వద్ద భారీగా మేటలు వేసిన ఇసుక లాభాల వేటకు బలవుతున్నది.. నీరు నిల్వ ఉన్నప్పుడు ఇసుక తవ్వకాలు అసాధ్యం కాబట్టి, ఏకంగా చెక్‌డ్యామ్‌లను పేల్చివేయడానికి కూడా వెనుకాడటంలేదు. ఇష్టారీతిన ఇసుక తోడివేయడం చెక్‌డ్యామ్‌లకు ప్రమాదమే. ఇప్పుడు తాజాగా బరాజ్‌ల వద్ద కాంగ్రెస్ పాలకుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కేంద్ర అటవీ, పర్యావరణశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం జీవో 38 ద్వారా ఇసుక పాలసీ రూపొందించింది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలు వేసి, ఇసుక నిర్వహణ అనుమతులపై పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసింది. కానీ కాంగ్రెస్ పాలకులు రాజకీయ కక్ష సాధింపుల కోసమో, గత ప్రభుత్వంపై బురదజల్లేందుకో ఇసుక అక్రమార్కులు ఇచ్చే ప్రయోజనాల కోసమో చోద్యం చూస్తే.. పర్యావరణం విధ్వంసమై, రైతుల జీవితాలు, వ్యవసాయం డోలాయమానంలో పడిపోతాయి.

పోలీసులపై పైస్థాయి నుంచి ఒత్తిడి వస్తున్నదని, ఇసుక మాఫియాకు పెద్దలు కొమ్ముకాస్తున్నారనేది బహిరంగ రహస్యమే. ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించి, నిజాలు నిగ్గు తేల్చకపోవడంతో ఈ తరహా ప్రచారానికి బలం చేకూరుతున్నది. కూలిన చెక్‌డ్యామ్‌ల తీరు చూస్తుంటే వాటిని కుట్రపూరితంగా పేల్చివేసినట్టు స్పష్టమవుతున్నదని 'వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరొందిన రాజేంద్రసింగ్ క్షేత్రస్థాయి పరిశీలన చేసిన తర్వాత తెలిపారు. ఇరిగేషన్ నిపుణులు కూడా ఇదే వాదనను పలుసార్లు తేల్చిచెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతీ వర్షపు నీటిబొట్టును ఒడిసిపట్టి రైతులకు అందించాలనే సంకల్పంతో చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. తొమ్మిదిన్నరేండ్ల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా మానేరు, మున్నేరు, ఆకేరు, పాలేరు, స్వర్ణ, పెద్దవాగు, కూడవెల్లి, చలివాగు, నారింజవాగు, బొగ్గులవాగు వంటి పలు ముఖ్యమైన వాగులపై 1100 చెక్‌డ్యామ్‌లు నిర్మించింది. ఒక్క మానేరు నదిపైనే 114 చెక్‌డ్యామ్‌లు వెలిశాయి. మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టులతో వీటిని అనుసంధానం చేసి, క్రమం తప్పకుండా నీటిని విడుదల చేసింది. కానీ కాంగ్రెస్ సర్కారు రాక ఇసుక మాఫియాకు పండుగలా మారింది. చెక్‌డ్యామ్‌ల వద్ద భారీగా మేటలు వేసిన ఇసుక లాభాల వేటకు బలవుతున్నది.. నీరు నిల్వ ఉన్నప్పుడు ఇసుక తవ్వకాలు అసాధ్యం కాబట్టి, ఏకంగా చెక్‌డ్యామ్‌లను పేల్చివేయడానికి కూడా వెనుకాడటంలేదు. ఇష్టారీతిన ఇసుక తోడివేయడం చెక్‌డ్యామ్‌లకు ప్రమాదమే. ఇప్పుడు తాజాగా బరాజ్‌ల వద్ద కాంగ్రెస్ పాలకుల కనుసన్నల్లోనే ఇసుక అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కేంద్ర అటవీ, పర్యావరణశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం జీవో 38 ద్వారా ఇసుక పాలసీ రూపొందించింది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలు వేసి, ఇసుక నిర్వహణ అనుమతులపై పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసింది. కానీ కాంగ్రెస్ పాలకులు రాజకీయ కక్ష సాధింపుల కోసమో, గత ప్రభుత్వంపై బురదజల్లేందుకో ఇసుక అక్రమార్కులు ఇచ్చే ప్రయోజనాల కోసమో చోద్యం చూస్తే.. పర్యావరణం విధ్వంసమై, రైతుల జీవితాలు, వ్యవసాయం డోలాయమానంలో పడిపోతాయి.

## టీనేజ్ గర్భధారణలను నివారించాలి







**సబ్ కలెక్టర్ అజయ్ కుమార్..**

**ఆదోని (పల్లె వెలుగు):**

టీనేజ్ గర్భధారణలను నివారించడం జిల్లా పరిపాలన యొక్క ముఖ్య లక్ష్యమని సబ్ కలెక్టర్ టి అజయ్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ స్థాయిలో సమగ్ర అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని గ్రామస్థులకు స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని సబ్ కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా 8వ మరియు 9వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు కళాత్మక పద్ధతుల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా బాల్యవివాహాలు మరియు టీనేజ్ గర్భధారణల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో పనిచేస్తున్న మహిళా పోలీస్ సిబ్బంది కూడా కీలక పాత్ర పోషించాలని సబ్ కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నివసిస్తున్న టీనేజ్ వయసు విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా బాల్యవివాహాల ప్రయత్నాలు లేదా ప్రమాద సూచనలు కనిపించిన వెంటనే స్పందించి వాటిని అరికట్టే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇక విద్య మధ్యలోనే చదువు మానేస్తున్న (డ్రాప్ అవుట్) విద్యార్థులను గుర్తించడం కూడా అత్యంత ప్రాధాన్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో చదువు మానేసిన విద్యార్థుల వివరాలను సేకరించి, వారిని మళ్లీ విద్యలోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. టీనేజ్ గర్భధారణలకు పేదరికం, నిరక్షరాస్యత, గ్రామీణ ప్రాంతాల్లో సరైన సదుపాయాల లోపం, జీవన నైపుణ్యాలు (స్కిల్స్) లేకపోవడం వంటి అనేక సామాజిక–ఆర్థిక కారణాలు ప్రధానంగా ఉన్నాయని గ్రౌండ్ లెవెల్ నివేదికలు సూచిస్తున్నాయని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి సమస్యల మూలాలను గుర్తించి, వాటిని సమర్థవంతంగా నివారించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో సబ్ కలెక్టర్ వారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సబ్ కలెక్టర్ టి అజయ్ కుమార్ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయ డి ఏ ఓ శ్రీమతి వసుంధర డివిజన్ స్థాయి అధికారులు, డివిజన్‌ఐ లోని ఐసిడిఎస్ సీడీపీవోలు (సిడిపిఓస్), డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ (డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ) సత్యవతి సిడిపిఓ దిల్లేశ్వరి పోలీస్ శాఖ నుండి సి ఐ పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికల భవిష్యత్తు కోసం 110వరోజు రిలే నిరాహార దీక్ష

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణ కేంద్రంగా ఐదు నియోజకవర్గాలను ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం,ఆదోని కలిపి ఆదోని జిల్లాగా ప్రకటించాలని చేపట్టినటువంటి రిలే నిరాహార దీక్ష 110 రోజుకు చేరుకున్నది. బాల బాలికలు వారి యొక్క భవిష్యత్తులో సరైన వైద్యం లేక, సరైన విద్యా వసతులు లేక, సరైన పరిశ్రమలు లేక, ఉన్నతమైన చదువులు చదివి నిరుద్యోగులుగా ఉండకూడదు అనుకుంటే ఆదోని జిల్లాతోనే సాధ్యమవుతుంది. ఆదోని ప్రాంతంలో పరిశ్రమలు లేక నిరుద్యోగులుగా ఎంతోమంది మిగిలి ఉన్నారు. వారందరికీ ఉద్యోగాలు రావాలంటే ఆదోని జిల్లాతోనే సాధ్యమవుతుంది వారి పిల్లల భవిష్యత్తు కూడా బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆదోని జిల్లాని కూటమి ప్రభుత్వం



టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కలిసి ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఆదోని జిల్లాగా ప్రకటించాలని ఆదోని జిల్లా సాధన జాయింట్ ఆక్షన్ కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఆదోని ప్రాంతానికి వారు జన్మించిన ప్రాంతానికి ద్రోహం చేసినవారుగా మిగిలిపోతారని మేము హెచ్చరిక చేస్తున్నాం. ఇప్పటికైనా కళ్ళు తెరవండి ఆదోని ప్రాంతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటిసిలు జడ్పిటిసిలు ఆదోని పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు ద్రోహం చేయకుండా వెంటనే జిల్లా ప్రకటించే దిశగా మీ ఆధిపత్య నాయకానికి ఒత్తిడి తీసుకురావాలని ఆదోని జిల్లా జేఏసీగా మేము డిమాండ్ చేస్తున్నాము ఈరోజు110 రోజుగా రిలే నిరాహార దీక్షలో కూర్చున్నటువంటి కుమార్ అన్న, సుభాష్ చంద్రబోస్, రామాంజనేయులు, భూదెప్ప, రామాంజనేయులు, దిబ్బనకల్లు హుస్సేన్ దీక్షలు కూర్చొని మద్దతు తెలిపారు.110 రోజు రిలే నిరాహార దీక్షను ప్రారంభించిన ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు, సుజ్ఞానమ్మ,వైపీ నాగరాజు, పగడాల కోదండ, టి వీరేష్,గుమ్మల బాలస్వామి, రామలింగయ్య, గోవిందు, జగన్, పిఎస్ వీరేష్, గంగపుత్ర ప్రకాష్, రామకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు ఇచ్చారు సౌకర్యాలు మరిచారు









**ఆదోనిలో టిట్కో అపార్ట్మెంట్ వాసుల గోడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణ పరిధిలోని టిట్కో అపార్ట్మెంట్‌లో నివసిస్తున్న సుమారు 150 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కనీస వసతులు లేక నానా అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపార్ట్మెంట్ వద్ద తాగునీటి సౌకర్యం లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని మహిళలు చెబుతున్నారు. అలాగే బస్సు సౌకర్యం లేక రేషన్ బియ్యం తెచ్చుకోవాలన్నా, పెన్షన్ పొందాలన్నా పట్టణంలోకి వెళ్లాల్సి వస్తోందని వృద్ధులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి అపార్ట్మెంట్ సమీపంలోనే రేషన్ బియ్యం మరియు పెన్షన్ పంపిణీ కేంద్రాలు , సచివాలయం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.పిల్లల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. స్కూల్‌కు వెళ్లాలంటే దూరం ప్రయాణించాల్సి వస్తోందని, అపార్ట్మెంట్ వద్దే ఒక పాఠశాల మరియు ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయాలని చిన్నారులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇక నాలుగు అంతస్తుల భవనాల్లో లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 50 మెట్లు ఎక్కి దిగాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా భట్టి విక్రమార్క కుమారుడి వివాహం





**(పల్లె వెలుగు):**

హైదరాబాద్‌లో వైభవంగా వేడుకలు. ముఖ్యమంత్రి, మంత్రుల హాజరు. రాజకీయ, సినీ ప్రముఖుల సందడి. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం సాక్షితో హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. శంషాబాద్ సమీపంలోని ప్రముఖ వేదికలో జరిగిన ఈ వివాహ వేడుకకు రాష్ట్ర రాజకీయ, సామాజిక మరియు సినీ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు ఆహ్వానితుల సమక్షంలో సంప్రదాయ పద్ధతుల్లో వివాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం రాజకీయ నాయకులతో పాటు వివిధ రంగాల ప్రముఖులతో కళకళలాడింది. ఈ వివాహ వేడుకకు సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా హాజరై దంపతులను ఆశీర్వదించారు. ప్రముఖ నటులు చిరంజీవి, ప్రకాశ్ రాజ్ వంటి వారు కార్యక్రమానికి హాజరైనట్లు సమాచారం. వారి రాకతో వేడుకకు మరింత ప్రత్యేకత ఏర్పడింది. వివాహ కార్యక్రమం సంప్రదాయ ఆచారాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా జరిగింది. అతిథులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఆతిథ్యాన్ని అందించారు. రాష్ట్రవ్యాప్తంగా నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ఆహ్వానితులు కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. కుటుంబ సభ్యులు ఈ వేడుకను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

# మహిళా సాధికారత మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోల ప్రదర్శన







**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళలు మరియు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మహిళా సాధికారత మరియు మహిళల భద్రతకు సంబంధించిన ప్రత్యేక వీడియోలను ప్రదర్శిస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు అధికారులు ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థినులకు మహిళల సాధికారత మహిళల పిల్లల భద్రతపై ప్రత్యేక వీడియోలు ప్రదర్శన చేశారు.మహిళల హక్కులు, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థినులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారదయ అలాగే దయల్ 112, దయల్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెం. 1930 వంటి అత్యవసర సేవల గురించి కూడా అవగాహన కల్పించారు. మహిళల పై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు సూచనలు చేశారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం

**ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు హెల్మెట్లు పంపిణీ.**

**ముఖ్య అతిధిగా ఏటూరు నాగారం ఏఎస్పీ**







**ములుగు జిల్లా బ్యూరో మార్చి 05.**

తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం వెంకటాపురం మండల కేంద్రములోని కాఫేడ్ ఆవరణలో గురువారం నిర్వహించారు. వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్ ఐపీఎస్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు, తాము నడిపే వాహనాలను అత్యంత జాగ్రత్తగా నడపాలని సూచించారు. మీపై నమ్మకం పెట్టుకుని ఎక్కే ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి బాధితులకు మరియు వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. అంతకు ముందు రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితుల సందేశాలను, వారి కుటుంబాల అనుభవిస్తున్న అష్ట కష్టాలను బాధితులు సమావేశంలో వినిపించారు. వారి అనుభవాలను విన్న తర్వాత రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో అందరికీ మరింత స్పష్టంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంటను “గోల్డెన్ అవర్” గా పరిగణిస్తారని ఏఎస్పీ వివరించారు. ఆ సమయంలో క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “గుడ్ సమారిటన్” పథకం ద్వారా ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి రూ.25,000/- వేల నగదు ప్రోత్సాహకం అందజేయబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఫ్రంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కార్యక్రమానికి హాజరైన వాలీబాల్ జట్లకు క్రీడా కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,వెంకటాపురం సిఐ ముత్యం రమేశ్ , వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు, వాజేడు ఎస్ఐ జె .సతీష్, పేరూరు ఎస్.ఐ- జి. కృష్ణ ప్రసాద్, పి.ఎస్.ఐ లు జి. తిరుపతి రెడ్డి, ఎమ్. సాయికృష్ణ పోలీస్ సిబ్బందితో పాటు ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వాజేడు , వెంకటాపురం ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దోచుకోవడానికే మూసీ పునరుద్ధరణ పనులు : కేటీఆర్



మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. మూసీ(పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.బంగారు పల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు.

# ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా డే సందర్భంగా ఆశా కార్యకర్తల సమావేశం

**హాజరైన ఏటూరు నాగారం ఐ టి డి ఏ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్.**





**ములుగు జిల్లా బ్యూరో మార్చ్ 05**

ఎదిర ఆరోగ్య కేంద్రం గురువారం ఆశా డే సందర్భంగా, వైద్య సిబ్బందికి మరియు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. 15 సంవత్సరాల బాలికలకు ఉచితంగా హెచ్పివి వ్యాక్సిన్, ను తెలంగాణ రాష్ట్రంలో మొదలవుతుందని ఆడపిల్లల తల్లిదండ్రులు, 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు లోపు ఆడపిల్లలకు తప్పక టీకా వేయించాలని కోరారు.రోగ నిరోధక శక్తి బలంగా ఉంటుందని తెలిపారు. క్యాన్సర్ కు ముందస్తు రక్షణ గా టీకా వలన సర్వేకల్ క్యాన్సర్ ముందస్తు రక్షణ అని వైద్యాధికారి తెలిపారు. గ్రామాలలో అర్హులైన బాలికలకు తప్పనిసరిగా ఈ టీకా అందజేయాలని, విధులు సమయపాలన పాటించాలని, వేసవి కాలము(వడదెబ్బకు గురికాకుండా చేయాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.ఉపాధి హామీ పథకం మరియు వలస కూలీల వద్దకు వెళ్లి సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదిర లో వైద్యాధికారి డాక్టర్ భవ్య శ్రీ ఉన్నత విద్యాభ్యసించుట కొరకు, గైనకాలజిస్ట్ సీటు రావడం జరిగిందని తెలిపారు. ఆశా డే అనంతరం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు వారిని శాలువలతో సత్కరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి కాంతి కుమార్, వైద్యాధికారి భాస్కర్, డాక్టర్ . ఆశిక్,. పి హెచ్ ఎన్ ఏకమ్మ. సూపర్వైజర్ రామలక్ష్మి, హెచ్ ఈ ఓ కొప్పిలి కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ మరియు ఏఎన్ఎం లు,ఆరోగ్య కేంద్రం స్టాఫ్., ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన




రూ.26 కోట్లతో ఆధునిక వైద్యసదుపాయాలు. డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశం. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం లక్ష్యం. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రూ.26 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడి సొంత ప్రాంతంలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో కేవలం 30 పడకలతో అరకొర సదుపాయాలున్న ఆసుపత్రి మాత్రమే ఉండడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చేదని మంత్రి గుర్తు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఖమ్మం నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. కొత్తగా నిర్మించనున్న ఆసుపత్రిలో దయాలసిస్ యూనిట్లు, అత్యాధునిక వైద్య పరికరాలు మరియు మెరుగైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్యసిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించి ఆసుపత్రి భవనాలు నిర్మించినప్పటికీ డాక్టర్లు అందుబాటులో ఉండకపోతే ప్రజలకు ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. డాక్టర్లు, సిబ్బంది ఆసుపత్రి ప్రధాన కేంద్రంలోనే నివసిస్తూ రోగులకు సేవలు అందించాలని సూచించారు. విధుల్లో నిబద్ధతతో పనిచేసే సిబ్బందిని ప్రత్యేకంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి చెప్పారు. మార్చిలో ప్రారంభమయ్యే ఈ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి డిసెంబర్ నాటికి ఆసుపత్రిని ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారత్ ఫిన్లాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యం

**(పల్లె వెలుగు):**

దిల్లీలో ద్వైపాక్షిక చర్చలు..డిజిటలీకరణ, స్థిరత్వంపై ఒప్పందం. వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారం భారత ప్రధాని నరేంద్ర మోదీ మరియు ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెక్స్ స్టబ్ న్యూఢిల్లీలో విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య సంబంధాలను డిజిటలీకరణ మరియు స్థిరత్వం కోసం వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి తీసుకెళ్లాలని నాయకులు అంగీకరించారు. దీనిని భారత్‌ఫిన్లాండ్ సంబంధాలలో ఒక కీలక మైలురాయిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాణిజ్యం మరియు పెట్టుబడులు, డిజిటలీకరణ, స్వచ్ఛమైన శక్తి, వలయ ఆర్థిక వ్యవస్థ, అర్ధవాహకాలు, కీలక ఖనిజాలు, విద్య మరియు ఆవిష్కరణ రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని ఇద్దరు నాయకులు నిర్ణయించారు. కృత్రిమ మేధస్సు, ఆరో తరంగ దూరసంప్రేషణ సాంకేతికత, క్వాంటం కంప్యూటింగ్, రవాణా మరియు ప్రజల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేయాలని కూడా వారు తెలిపారు. అంతేకాకుండా ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు కలిసి పనిచేయాలని ఇద్దరు నాయకులు తమ సంకల్పాన్ని మరోసారి వ్యక్తం చేశారు. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు. ఇటీవల ముగిసిన భారత్‌యూరప్ వాణిజ్య ఒప్పందం ద్వారా ఏర్పడిన అవకాశాలను వినియోగించుకుని వాణిజ్యం, పెట్టుబడులు, ఎగుమతులు, ఉపాధి అవకాశాలు మరియు తయారీ రంగాల్లో భాగస్వామ్యాన్ని విస్తరించాలని నిర్ణయించారు. భారత్‌లో డిజిటల్ మార్పు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార సౌలభ్యం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని మోదీ వివరించి, ఫిన్లాండ్ సంస్థలు వాటిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. రెండు దేశాలు బహుపాక్షిక వేదికలలో కూడా సహకారాన్ని పెంచాలని అంగీకరించాయి.చరిత్రలో యూదులకు అన్యాయం జరిగిందని, ఇజ్రాయిల్ బాధిత దేశం అని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. యూదులు నీచులంటూ మధ్యయుగాల్లోనే పశ్చిమాసియా ప్రాంతం నుంచి మధ్యయుగాల్లో జరిగిన మత యుద్ధాల్లో తరిమివేశారు. నాజీ మూకలు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అనేక దేశాల్లో ఊచకోత కోశాయి. వారికి న్యాయం చేసే పేరుతో మాతృభూమిగా ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేశారన్నది ఒక వాస్తవం. అదే సమయంలో పాలస్తీనా కూడా అవతరించాలని ఐరాస చేసిన నిర్ణయం గడచిన ఎనిమిది దశాబ్దాలుగా అమల్లోకి రాకపోతే ప్రజాస్వామ్యం గురించి కబుర్లు చెప్పేవారు ఎందుకు ప్రశ్నించరు? వారికి మాతృభూమి లేకనే ఇరుగు పొరుగు దేశాల్లో తల దాచుకుంటున్నారు. తమ దేశ ఏర్పాటు కోసం సాయుధ పోరాట మార్గాన్ని కొందరు చేపట్టారు. అలాంటి సంస్థలలో ఒకటైన హమాస్ 2023 అక్టోబరు ఏడున దాడి చేసి 1200 మందిని హతమార్చి 250 మందిని బందీలుగా పట్టుకోవటాన్ని ప్రపంచంలో ఎవరూ సమర్థించలేదు. కానీ ఆ పేరుతో గాజాలో 70 వేల మందిని ఊచకోత కోసిన ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని హమాస్ చర్యను ఒకే గాటన కట్టటం ఏ విధంగా సమర్ధనీయం? మన దేశం పాలస్తీనా ఏర్పాటును పూర్తిగా సమర్ధించింది. కానీ ఇటీవల ప్రధాని మోడీ ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లి హమాస్ దురాగతాన్ని ఖండించారు తప్ప ఇజ్రాయిల్ మారణకాండ గురించి పల్లెత్తు మాట అనలేదు. మానవత్వం గురించి కబుర్లు చెబితే ఎలా! దాడులు ప్రారంభమైన తరువాత ఇజ్రాయిల్, ఇతర దేశాలతో మాట్లాడారు తప్ప ఇరాన్ నేతలకు మోడీ ఎందుకు ఫోన్ చేయలేదు! పోనీ ఇరాన్ మన శత్రు దేశమా? కాదే, అమెరికా బెదిరించేవరకు 2019కు ముందు చమురు దిగుమతి చేసుకన్నాంగా !

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మన అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నాడు, అందువలన అతగాడు మరణిస్తే సంతాపం తెలపాల్సిన అవసరం లేదు, ఖండించాల్సిన పని కూడా లేదంటున్నారు. పోనీ కాసేపు నిజమే అనుకుందాం. వెనిజులా అధ్యక్షుడు మదురో మన వ్యవహారాల్లో వేలు పెట్టలేదుగా, చమురు సరఫరా చేశాడుగా, అతన్ని అమెరికా కిడ్నాప్ చేస్తే ఎందుకు ఖండించలేదో ఎవరైనా చెప్పగలరా? ఆర్టికల్ 370 రద్దును ఖమేనీ వ్యతిరేకించాడని అంటున్నారు. ఆ మాటకు వస్తే చైనా కూడా వ్యతిరేకించింది, అయినా సీ జిన్‌పింగ్‌తో మోడీ చెట్టపట్టాలు వేసుకోలేదా? పాక్ ఆక్రమిత కాశ్మీరును పాక్ పాలిత ప్రాంతమని, మన అంతర్భాగంగా ఉన్న కాశ్మీర్‌ను భారత పాలిత ప్రాంతంగా అమెరికా వర్ణించింది. అంటే కాశ్మీరు మనది అని చెప్పకపోయినప్పటికీ అమెరికాతో సన్నిహితంగా మసలుతున్నాం. ఖమేని మరణానికి సంతాపం తెలపాలా లేదా అన్నది ఒక సమస్య. కచ్చితంగా చెప్పాలని ఎవరూ అనటం లేదు, అయితే హత్యను, ఇరాన్ మీద దాడిని ఖండించాలా లేదా, ఎందుకు నోరువిప్పటం లేదు! కొన్ని అంశాల మీద భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ ఇరాన్ మన మిత్ర దేశమే అని చెబుతున్నారు కదా? ఎందుకుని వారితో మాట్లాడలేదు! ఈ వైఖరి ప్రపంచానికి ఇస్తున్న సందేశం ఏమిటంటే మనం అమెరికా చంకనెక్కాం, దాని హత్యాకాండను సమర్ధించాం అని కాదా !

ఇరాన్‌కు కోపం ఉంటే అమెరికా, ఇజ్రాయిల్ మీద తీర్చుకోవాలిగానీ గల్ఫ్ దేశాల మీద దాడులు చేయటం ఏమిటన్నది మరొక అతి తెలివి వాదన. ఒక వేళ తమ మీద దాడి చేస్తే అమెరికా వైమానిక స్థావరాలు, నౌకల మీద విరుచుకుపడతామని పదే పదే ఇరాన్ ముందే ప్రకటించింది. అలాంటపుడు గల్ఫ్ దేశాలు తమ గడ్డ మీద ఉన్న స్థావరాల నుంచి అమెరికన్లను ఎందుకు ఖాళీ చేయించలేదు.

భారత్‌లో డిజిటల్ మార్పు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార సౌలభ్యం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని మోదీ వివరించి, ఫిన్లాండ్ సంస్థలు వాటిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానించారు. రెండు దేశాలు బహుపాక్షిక వేదికలలో కూడా సహకారాన్ని పెంచాలని అంగీకరించాయి.చరిత్రలో యూదులకు అన్యాయం జరిగిందని, ఇజ్రాయిల్ బాధిత దేశం అని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. యూదులు నీచులంటూ మధ్యయుగాల్లోనే పశ్చిమాసియా ప్రాంతం నుంచి మధ్యయుగాల్లో జరిగిన మత యుద్ధాల్లో తరిమివేశారు. నాజీ మూకలు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అనేక దేశాల్లో ఊచకోత కోశాయి. వారికి న్యాయం చేసే పేరుతో మాతృభూమిగా ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేశారన్నది ఒక వాస్తవం. అదే సమయంలో పాలస్తీనా కూడా అవతరించాలని ఐరాస చేసిన నిర్ణయం గడచిన ఎనిమిది దశాబ్దాలుగా అమల్లోకి రాకపోతే ప్రజాస్వామ్యం గురించి కబుర్లు చెప్పేవారు ఎందుకు ప్రశ్నించరు? వారికి మాతృభూమి లేకనే ఇరుగు పొరుగు దేశాల్లో తల దాచుకుంటున్నారు. తమ దేశ ఏర్పాటు కోసం సాయుధ పోరాట మార్గాన్ని కొందరు చేపట్టారు. అలాంటి సంస్థలలో ఒకటైన హమాస్ 2023 అక్టోబరు ఏడున దాడి చేసి 1200 మందిని హతమార్చి 250 మందిని బందీలుగా పట్టుకోవటాన్ని ప్రపంచంలో ఎవరూ సమర్ధించలేదు. కానీ ఆ పేరుతో గాజాలో 70 వేల మందిని ఊచకోత కోసిన ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని హమాస్ చర్యను ఒకే గాటన కట్టటం ఏ విధంగా సమర్ధనీయం? మన దేశం పాలస్తీనా ఏర్పాటును పూర్తిగా సమర్ధించింది. కానీ ఇటీవల ప్రధాని మోడీ ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లి హమాస్ దురాగతాన్ని ఖండించారు తప్ప ఇజ్రాయిల్ మారణకాండ గురించి పల్లెత్తు మాట అనలేదు. మానవత్వం గురించి



కబుర్లు చెబితే ఎలా! దాడులు ప్రారంభమైన తరువాత ఇజ్రాయిల్, ఇతర దేశాలతో మాట్లాడారు తప్ప ఇరాన్ నేతలకు మోడీ ఎందుకు ఫోన్ చేయలేదు! పోనీ ఇరాన్ మన శత్రు దేశమా? కాదే, అమెరికా బెదిరించేవరకు 2019కు ముందు చమురు దిగుమతి చేసుకన్నాంగా !

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మన అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నాడు, అందువలన అతగాడు మరణిస్తే సంతాపం తెలపాల్సిన అవసరం లేదు, ఖండించాల్సిన పని కూడా లేదంటున్నారు. పోనీ కాసేపు నిజమే అనుకుందాం. వెనిజులా అధ్యక్షుడు మదురో మన వ్యవహారాల్లో వేలు పెట్టలేదుగా, చమురు సరఫరా చేశాడుగా, అతన్ని అమెరికా కిడ్నాప్ చేస్తే ఎందుకు ఖండించలేదో ఎవరైనా చెప్పగలరా? ఆర్టికల్ 370 రద్దును ఖమేనీ వ్యతిరేకించాడని అంటున్నారు. ఆ మాటకు వస్తే చైనా కూడా వ్యతిరేకించింది, అయినా సీ జిన్‌పింగ్‌తో మోడీ చెట్టపట్టాలు వేసుకోలేదా? పాక్ ఆక్రమిత కాశ్మీరును పాక్ పాలిత ప్రాంతమని, మన అంతర్భాగంగా ఉన్న కాశ్మీర్‌ను భారత పాలిత ప్రాంతంగా అమెరికా వర్ణించింది. అంటే కాశ్మీరు మనది అని చెప్పకపోయినప్పటికీ అమెరికాతో సన్నిహితంగా మసలుతున్నాం. ఖమేని మరణానికి సంతాపం తెలపాలా లేదా అన్నది ఒక సమస్య. కచ్చితంగా చెప్పాలని ఎవరూ అనటం లేదు, అయితే హత్యను, ఇరాన్ మీద దాడిని ఖండించాలా లేదా, ఎందుకు నోరువిప్పటం లేదు! కొన్ని అంశాల మీద భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ ఇరాన్ మన మిత్ర దేశమే అని చెబుతున్నారు కదా? ఎందుకుని వారితో మాట్లాడలేదు! ఈ వైఖరి ప్రపంచానికి ఇస్తున్న సందేశం ఏమిటంటే మనం అమెరికా చంకనెక్కాం, దాని హత్యాకాండను సమర్ధించాం అని కాదా !

ఇరాన్‌కు కోపం ఉంటే అమెరికా, ఇజ్రాయిల్ మీద తీర్చుకోవాలిగానీ గల్ఫ్ దేశాల మీద దాడులు చేయటం ఏమిటన్నది మరొక అతి తెలివి వాదన. ఒక వేళ తమ మీద దాడి చేస్తే అమెరికా వైమానిక స్థావరాలు, నౌకల మీద విరుచుకుపడతామని పదే పదే ఇరాన్ ముందే ప్రకటించింది. అలాంటపుడు గల్ఫ్ దేశాలు తమ గడ్డ మీద ఉన్న స్థావరాల నుంచి అమెరికన్లను ఎందుకు ఖాళీ చేయించలేదు.

స్థావరాలు ఎందుకు అంటే అమెరికా పెట్టుబడులు ఆ ప్రాంతంలో ఉన్నాయి గనుక వాటిని రక్షించుకొనేందుకని అతనికంటే ఘనుడు ఆచంట మల్లన అన్నట్లుగా సమర్ధిస్తున్నారు. అమెరికా పెట్టుబడులు మన దేశంలో, చైనాలో కూడా ఉన్నాయి, మరి వాటి రక్షణకు మిలిటరీ స్థావరాలను నెలకొల్పలేదేం! మనకు పదిహేడు వందల కిలోమీటర్ల దూరంలో హిందూ మహా సముద్రం లోని డిగోగార్షియా దీవుల్లో అమెరికా మిలిటరీ కేంద్రం ఉంది. అక్కడ ఏం పెట్టుబడులు ఉన్నట్లు ? తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసం అన్నట్లుగా సాకులు చెబుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని స్థావరాలను ఉపయోగించుకొని అమెరికా ఇప్పుడు ఇరాన్ మీద దాడులు చేస్తున్నది. అందుకే వాటిని టెహ్రాన్ లక్ష్యంగా చేసుకుంది తప్ప ఆ దేశాల మీద యుద్ధం ప్రకటించలేదు. యుద్ధం అంటే ముందు హతమయ్యేది నిజం. అందువలన ఏ మాట, చర్య వెనుక ఏ ప్రయోజనం దాగుందో జనం తెలుసుకోవాలి.

# వంద శాతం చెత్త సేకరణలో ప్రజలే కీలకం

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**489 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో వంద శాతం చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రజలు సైతం బాధ్యతగా తమ వంతు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల జీపీఎస్ ట్రాకింగ్, మరమ్మత్తుల అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళు_న్నామని, ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకమన్నారు. చెత్త సేకరణలో ఎలాంటి లోపం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ బాధ్యతలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని 489 మైక్రో ప్యాకెట్లు ఉండగా, తొలిదశగా 387 మైక్రో పాకెట్ల పరిధిలో గోడలపై పెయింటింగ్ రూపంలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు రాయించే ప్రక్రియ పూర్తైందన్నారు. ప్రతి మైక్రో ప్యాకెట్ పరిధిలో ఒకచోట 5ఐ3 సైజులో సంబంధిత ఏరియా శానిటేషన్ వర్కర్, సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వాటిని ప్రజలు తమ ఫోన్లలో ఫీడ్ చేసుకుని, పారిశుద్ధ్య సమస్యలపై వెంటనే పరిష్కారం పొందగలరని సూచించారు.ఈ కాన్ఫరెన్స్‌లో ప్రజారోగ్య అధికారి



డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, డీఈఈ పవణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# గల్ఫ్‌లో అమెరికా ట్యాంకర్‌పై దాడి





**(పల్లె వెలుగు):**


ఇరాన్ ప్రతీకార చర్య..యుద్ధనౌక ముంచిన ఘటన తర్వాత ఉద్రిక్తతలు..హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరిక.. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల మధ్య గల్ఫ్ ప్రాంతంలో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన యుద్ధనౌకపై దాడి జరిగిన కొన్ని గంటల తర్వాత ఉత్తర పర్షియన్ గల్ఫ్‌లో అమెరికాకు చెందిన ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసినట్లు సమాచారం వెలువడింది. ఈ విషయాన్ని అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. అమెరికా ట్యాంకర్ మంటల్లో చిక్కుకున్నట్లు ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థలు పేర్కొన్నాయి. శ్రీలంక తీర ప్రాంతంలో ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనాపై జరిగిన దాడికి అమెరికా తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇరాన్ విదేశాంగ మంత్రి హెచ్చరించిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హంగా మారింది. ఇరాన్ యుద్ధనౌకపై జరిగిన దాడి తర్వాత ప్రాంతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఇక మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. అక్కడి నుంచి ప్రయాణించే నౌకలను పేల్చివేస్తామని కూడా హెచ్చరించింది. దీంతో అంతర్జాతీయ వాణిజ్య మార్గాలపై ఆందోళనలు పెరిగాయి. శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా యుద్ధనౌకపై అమెరికా దాడి చేసి ముంచివేసినట్లు సమాచారం వచ్చింది. దీనికి ప్రతీకారంగా గల్ఫ్ ప్రాంతంలో అమెరికాకు చెందిన ట్యాంకర్‌పై ఇరాన్ దాడి చేసినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. తమ యుద్ధనౌక మునిగిన ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే ఈ ప్రతీకార దాడి జరిగినట్లు సమాచారం. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి.రెండు దేశాలు బహుపాక్షిక వేదికలలో కూడా సహకారాన్ని పెంచాలని అంగీకరించాయి.చరిత్రలో యూదులకు అన్యాయం జరిగిందని, ఇజ్రాయిల్ బాధిత దేశం అని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. యూదులు నీచులంటూ మధ్యయుగాల్లోనే పశ్చిమాసియా ప్రాంతం నుంచి మధ్యయుగాల్లో జరిగిన మత యుద్ధాల్లో తరిమివేశారు. నాజీ మూకలు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అనేక దేశాల్లో ఊచకోత కోశాయి. వారికి న్యాయం చేసే పేరుతో మాతృభూమిగా ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేశారన్నది ఒక వాస్తవం. అదే సమయంలో పాలస్తీనా కూడా అవతరించాలని ఐరాస చేసిన నిర్ణయం గడచిన ఎనిమిది దశాబ్దాలుగా అమల్లోకి రాకపోతే ప్రజాస్వామ్యం గురించి కబుర్లు చెప్పేవారు ఎందుకు ప్రశ్నించరు? వారికి మాతృభూమి లేకనే ఇరుగు పొరుగు దేశాల్లో తల దాచుకుంటున్నారు. తమ దేశ ఏర్పాటు కోసం సాయుధ పోరాట మార్గాన్ని కొందరు చేపట్టారు. అలాంటి సంస్థలలో ఒకటైన హమాస్ 2023 అక్టోబరు ఏడున దాడి చేసి 1200 మందిని హతమార్చి 250 మందిని బందీలుగా పట్టుకోవటాన్ని ప్రపంచంలో ఎవరూ సమర్థించలేదు. కానీ ఆ పేరుతో గాజాలో 70 వేల మందిని ఊచకోత కోసిన ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని హమాస్ చర్యను ఒకే గాటన కట్టటం ఏ విధంగా సమర్థనీయం? మన దేశం పాలస్తీనా ఏర్పాటును పూర్తిగా సమర్థించింది. కానీ ఇటీవల ప్రధాని మోడీ ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లి హమాస్ దురాగతాన్ని ఖండించారు తప్ప ఇజ్రాయిల్ మారణకాండ గురించి పల్లెత్తు మాట అనలేదు. మానవత్వం గురించి కబుర్లు చెబితే ఎలా! దాడులు ప్రారంభమైన తరువాత ఇజ్రాయిల్, ఇతర దేశాలతో మాట్లాడారు తప్ప ఇరాన్ నేతలకు మోడీ ఎందుకు ఫోన్ చేయలేదు! పోనీ ఇరాన్ మన శత్రు దేశమా? కాదే, అమెరికా బెదిరించేవరకు 2019కు ముందు చమురు దిగుమతి చేసుకన్నాంగా ! ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మన అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నాడు, అందువలన అతగాడు మరణిస్తే సంతాపం తెలపాల్సిన అవసరం లేదు, ఖండించాల్సిన పని కూడా లేదంటున్నారు. పోనీ కాసేపు నిజమే అనుకుందాం. వెనిజులా అధ్యక్షుడు మదురో మన వ్యవహారాల్లో వేలు పెట్టలేదుగా, చమురు సరఫరా చేశాడుగా, అతన్ని అమెరికా కిడ్నాప్ చేస్తే ఎందుకు ఖండించలేదో ఎవరైనా చెప్పగలరా? ఆర్టికల్ 370 రద్దును ఖమేనీ వ్యతిరేకించాడని అంటున్నారు. ఆ మాటకు వస్తే చైనా కూడా వ్యతిరేకించింది, అయినా సీ జిన్‌పింగ్‌తో మోడీ చెట్టపట్టాలు వేసుకోలేదా? పాక్ ఆక్రమిత కాశ్మీరును పాక్ పాలిత ప్రాంతమని, మన అంతర్భాగంగా ఉన్న కాశ్మీర్‌ను భారత పాలిత ప్రాంతంగా అమెరికా వర్ణించింది. అంటే కాశ్మీరు మనది అని చెప్పకపోయినప్పటికీ అమెరికాతో సన్నిహితంగా మసలుతున్నాం. ఖమేని మరణానికి సంతాపం తెలపాలా లేదా అన్నది ఒక సమస్య. కచ్చితంగా చెప్పాలని ఎవరూ అనటం లేదు, అయితే హత్యను, ఇరాన్ మీద దాడిని ఖండించాలా లేదా, ఎందుకు నోరువిప్పటం లేదు! కొన్ని అంశాల మీద భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ ఇరాన్ మన మిత్ర దేశమే అని చెబుతున్నారు కదా? ఎందుకుని వారితో మాట్లాడలేదు! ఈ వైఖరి ప్రపంచానికి ఇస్తున్న సందేశం ఏమిటంటే మనం అమెరికా చంకనెక్కాం, దాని హత్యాకాండను సమర్థించాం అని కాదా ! ఇరాన్‌కు కోపం ఉంటే అమెరికా, ఇజ్రాయిల్ మీద తీర్చుకోవాలిగానీ గల్ఫ్ దేశాల మీద దాడులు చేయటం ఏమిటన్నది మరొక అతి తెలివి వాదన. ఒక వేళ తమ మీద దాడి చేస్తే అమెరికా వైమానిక స్థావరాలు, నౌకల మీద విరుచుకుపడతామని పదే పదే ఇరాన్ ముందే ప్రకటించింది. అలాంటపుడు గల్ఫ్ దేశాలు తమ గడ్డ మీద ఉన్న స్థావరాల నుంచి అమెరికన్లను ఎందుకు ఖాళీ చేయించలేదు. స్థావరాలు ఎందుకు అంటే అమెరికా పెట్టుబడులు ఆ ప్రాంతంలో ఉన్నాయి గనుక వాటిని రక్షించుకొనేందుకని అతనికంటే ఘనుడు ఆచంట మల్లన అన్నట్లుగా సమర్థిస్తున్నారు. అమెరికా పెట్టుబడులు మన దేశంలో, చైనాలో కూడా ఉన్నాయి, మరి వాటి రక్షణకు మిలిటరీ స్థావరాలను నెలకొల్పలేదేం! మనకు పదిహేడు వందల కిలోమీటర్ల దూరంలో హిందూ మహా సముద్రం లోని డిగోగార్షియా దీవుల్లో అమెరికా మిలిటరీ కేంద్రం ఉంది. అక్కడ ఏం పెట్టుబడులు ఉన్నట్లు ? తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసం అన్నట్లుగా సాకులు చెబుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని స్థావరాలను ఉపయోగించుకొని అమెరికా ఇప్పుడు ఇరాన్ మీద దాడులు చేస్తున్నది. అందుకే వాటిని టెహ్రాన్ లక్ష్యంగా చేసుకుంది తప్ప ఆ దేశాల మీద యుద్ధం ప్రకటించలేదు. యుద్ధం అంటే ముందు హతమయ్యేది నిజం. అందువలన ఏ మాట, చర్య వెనుక ఏ ప్రయోజనం దాగుందో జనం తెలుసుకోవాలి.ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మన అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నాడు, అందువలన అతగాడు మరణిస్తే సంతాపం తెలపాల్సిన అవసరం లేదు, ఖండించాల్సిన పని కూడా లేదంటున్నారు. పోనీ కాసేపు నిజమే అనుకుందాం. వెనిజులా అధ్యక్షుడు మదురో మన వ్యవహారాల్లో వేలు పెట్టలేదుగా, చమురు సరఫరా చేశాడుగా, అతన్ని అమెరికా కిడ్నాప్ చేస్తే ఎందుకు ఖండించలేదో ఎవరైనా చెప్పగలరా? ఆర్టికల్ 370 రద్దును ఖమేనీ వ్యతిరేకించాడని అంటున్నారు. ఆ మాటకు వస్తే చైనా కూడా వ్యతిరేకించింది, అయినా సీ జిన్‌పింగ్‌తో మోడీ చెట్టపట్టాలు వేసుకోలేదా? పాక్ ఆక్రమిత కాశ్మీరును పాక్ పాలిత ప్రాంతమని, మన అంతర్భాగంగా ఉన్న కాశ్మీర్‌ను భారత పాలిత ప్రాంతంగా అమెరికా వర్ణించింది. అంటే కాశ్మీరు మనది అని చెప్పకపోయినప్పటికీ అమెరికాతో సన్నిహితంగా మసలుతున్నాం. ఖమేని మరణానికి సంతాపం తెలపాలా లేదా అన్నది ఒక సమస్య. కచ్చితంగా చెప్పాలని ఎవరూ అనటం లేదు, అయితే హత్యను, ఇరాన్ మీద దాడిని ఖండించాలా లేదా, ఎందుకు నోరువిప్పటం లేదు! కొన్ని అంశాల మీద భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ ఇరాన్ మన మిత్ర దేశమే అని చెబుతున్నారు కదా? ఎందుకుని వారితో మాట్లాడలేదు! ఈ వైఖరి ప్రపంచానికి ఇస్తున్న సందేశం ఏమిటంటే మనం అమెరికా చంకనెక్కాం, దాని హత్యాకాండను సమర్థించాం అని కాదా ! ఇరాన్‌కు కోపం ఉంటే అమెరికా, ఇజ్రాయిల్ మీద తీర్చుకోవాలిగానీ గల్ఫ్ దేశాల మీద దాడులు చేయటం ఏమిటన్నది మరొక అతి తెలివి వాదన. ఒక వేళ తమ మీద దాడి చేస్తే అమెరికా వైమానిక స్థావరాలు, నౌకల మీద విరుచుకుపడతామని పదే పదే ఇరాన్ ముందే ప్రకటించింది. అలాంటపుడు గల్ఫ్ దేశాలు తమ గడ్డ మీద ఉన్న స్థావరాల నుంచి అమెరికన్లను ఎందుకు ఖాళీ చేయించలేదు. స్థావరాలు ఎందుకు అంటే అమెరికా పెట్టుబడులు ఆ ప్రాంతంలో ఉన్నాయి గనుక వాటిని రక్షించుకొనేందుకని అతనికంటే ఘనుడు ఆచంట మల్లన అన్నట్లుగా సమర్థిస్తున్నారు. అమెరికా పెట్టుబడులు మన దేశంలో, చైనాలో కూడా ఉన్నాయి, మరి వాటి రక్షణకు మిలిటరీ స్థావరాలను నెలకొల్పలేదేం! మనకు పదిహేడు వందల కిలోమీటర్ల దూరంలో హిందూ మహా సముద్రం లోని డిగోగార్షియా దీవుల్లో అమెరికా మిలిటరీ కేంద్రం ఉంది. అక్కడ ఏం పెట్టుబడులు ఉన్నట్లు ? తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డి కోసం అన్నట్లుగా సాకులు చెబుతున్నారు. గల్ఫ్ దేశాల్లోని స్థావరాలను ఉపయోగించుకొని అమెరికా ఇప్పుడు ఇరాన్ మీద దాడులు చేస్తున్నది. అందుకే వాటిని టెహ్రాన్ లక్ష్యంగా చేసుకుంది తప్ప ఆ దేశాల మీద యుద్ధం ప్రకటించలేదు. యుద్ధం అంటే ముందు హతమయ్యేది నిజం. అందువలన ఏ మాట, చర్య వెనుక ఏ ప్రయోజనం దాగుందో జనం తెలుసుకోవాలి.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు







జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉత్సాహంగా ఆటల పోటీలు

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఉద్దేశంతో కర్నూలు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ హుస్సేన్ పీరా పర్యవేక్షణలో డిపిఓ కార్యాలయ సిబ్బందికి ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని (టగ్ ఆఫ్ వార్ , షాట్ పుట్ , త్రో బాల్/టెన్నికాయిట్ , మ్యూజికల్ చెయిర్స్ వంటి ఆటలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా పరస్పర సహకారం మరియు స్నేహభావాన్ని పెంపొందించడానికి దోహదపడినట్లు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ... మహిళల సాధికారతకు, వారి ఆరోగ్యం మరియు సంతోషానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు మరియు పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో విజయలక్ష్మి, డిపిఓ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది, ఆర్ ఐ నారాయణ మరియు ఆర్ ఎస్ ఐ లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితులకు భరోసా ఏదీ



ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులతో పశ్చిమాసియా దేశాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. భీకర యుద్ధం జరుగుతున్న ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది భారతీయులు భిక్కుభిక్కుమంటూ దినమెక గండంగా గడుపుతున్నారు. గల్ఫ్ దేశాల్లో అత్యధికంగా యూఏఈ (దుబాయి)లో 43 లక్షలు, సౌదీ అరెబియాలో 27 లక్షలా 47 వేలు, ఖతార్, కువైట్..ఇలా ఆయా దేశాల్లో లక్షల సంఖ్యలో మన భారతీయులు ఉద్యోగ, ఉపాధి కోసం వలస వెళ్లినట్లు లెక్కలు చెబుతున్నాయి. నిత్యం మిసైళ్ల వర్షం కురుస్తున్న ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల్లోనూ యాభై వేల మంది వరకు భారతీయులున్నట్లు అంచనా. ఈ రెండు దేశాల్లో మరింత భయానక వాతావరణం నెలకొన్నట్లు స్పష్టమౌతుంది. రానున్న రోజుల్లో మరింత భీకర యుద్ధం జరిగే అవకాశాలున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. పొట్ట చేతపట్టుకుని గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయుల్లో ఎక్కువ మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో రోజు వారి కూలీగా చేరిన వారే ఎక్కువగా ఉన్నారు. షిప్పింగ్, పోర్టు కంపెనీల్లో భారతీయులు పనిచేస్తున్నారు. వారి పరిస్థితి ముందు నుయ్యి-వెనుక గొయ్యిలా మారింది. ఇప్పటికే దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు వార్తలొచ్చాయి. యుద్ధ వాతావరణంలో బయట పనులు చేయలేని పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో వారి జీవన మనుగడ అత్యంత క్లిష్టంగా మారినట్లు తెలుస్తోంది. స్వస్థలాల్లో అప్పులు చేసి గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయులకు ప్రస్తుత యుద్ధవాతావరణంలో మన ప్రభుత్వాల నుండి భరోసా లభించడం లేదు. ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులు తమ కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో యూఏఈ పాలకులు ప్రవాసీయులకు కొంత భరోసా కల్పిస్తున్నారు. విమానాలు రద్దయినందున ఆయా హోటళ్లు, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని బలవంతంగా ఖాళీ చేయించవద్దని ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ అక్కడి ప్రజలకు కొంత సహకారం అందిస్తున్నారు. కాగా..మన భారత ప్రధాని పలు దేశాధినేతలతో ఫోన్లో మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఢిల్లీలో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. వీటితో చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో ఉన్న భరతీయులకు రక్షణతో పాటు ఇక్కడి కుటుంబాలకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలేవీ కనిపించక పోవడం బాధాకరం. గల్ఫ్ దేశాల్లో భారతీయులు తీవ్ర భయాందోళనలో భిక్కు భిక్కుమంటూ గడుపుతున్న నేపథ్యంలో భారత ప్రధాని పుదుచ్చేరి, తమిళనాడు, కెనడా పర్యటనలు చేశారు. కేంద్ర మంత్రులు సైతం సొంత నియోజక వర్గాల పర్యటనలకే పరిమితమైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయా దేశాల్లోని భారతీయుల బాగోగులు పట్టించుకునే వారే కరువయ్యారనే విమర్శలున్నాయి. దేశ వ్యాప్తంగా ఆయా పార్లమెంటు నియోజక వర్గాల వారీగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి..ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీంతో పాటు గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులకు రక్షణతో పాటు అహారం, ఇతర అవసరాలు తీర్చేలా కార్యచరణ చేపట్టాల్సి ఉంది. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం భారత్‌పై ఏ మేరకు పడుతుందనే అందోళన నెలకొంది. ప్రధానంగా హోర్మూజ్ జలసంధి మూసివేతతో చమురు ట్యాంకర్ల నిలిపివేత ప్రభావం ధరల పెరుగుదలకు కారణమయ్యే అవకాశాలున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బ్యారెల్ ధర 80 డాలర్లకు పెరిగిందని, క్రమ క్రమంగా మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచబోమనే కేంద్ర ప్రభుత్వ ప్రకటన కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పెట్రో ఉత్పత్తులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాభై శాతం వ్యాట్‌ను వసూలు చేస్తున్నందున ప్రపంచ మార్కెట్‌లో క్రూడ్ అయిల్ ధర పెరిగినా నష్టాలు మాత్రం వచ్చే అకాశాలు లేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ బహిరంగ మార్కెట్‌లో పెట్రో ధరలను ప్రభుత్వం పెంచితే..అనివార్యంగా సరుకులు, వస్తువుల ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉంది. ఈ ప్రభావం దేశవ్యాప్త ఆందోళనలకు దారితీసే అవకాశాలున్నాయి.ప్రభుత్వాల నుండి భరోసా లభించడం లేదు. ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులు తమ కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో యూఏఈ పాలకులు ప్రవాసీయులకు కొంత భరోసా కల్పిస్తున్నారు. విమానాలు రద్దయినందున ఆయా హోటళ్లు, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని బలవంతంగా ఖాళీ చేయించవద్దని ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ అక్కడి ప్రజలకు కొంత సహకారం అందిస్తున్నారు. కాగా..మన భారత ప్రధాని పలు దేశాధినేతలతో ఫోన్లో మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఢిల్లీలో హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. వీటితో చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో ఉన్న భరతీయులకు రక్షణతో పాటు ఇక్కడి కుటుంబాలకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలేవీ కనిపించక పోవడం బాధాకరం. గల్ఫ్ దేశాల్లో భారతీయులు తీవ్ర భయాందోళనలో భిక్కు భిక్కుమంటూ గడుపుతున్న నేపథ్యంలో భారత ప్రధాని పుదుచ్చేరి, తమిళనాడు, కెనడా పర్యటనలు చేశారు. కేంద్ర మంత్రులు సైతం సొంత నియోజక వర్గాల పర్యటనలకే పరిమితమైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయా దేశాల్లోని భారతీయుల బాగోగులు పట్టించుకునే వారే కరువయ్యారనే విమర్శలున్నాయి. దేశ వ్యాప్తంగా ఆయా పార్లమెంటు నియోజక వర్గాల వారీగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి..ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీంతో పాటు గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులకు రక్షణతో పాటు అహారం, ఇతర అవసరాలు తీర్చేలా కార్యచరణ చేపట్టాల్సి ఉంది. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం భారత్‌పై ఏ మేరకు పడుతుందనే అందోళన నెలకొంది. ప్రధానంగా హోర్మూజ్ జలసంధి మూసివేతతో చమురు ట్యాంకర్ల నిలిపివేత ప్రభావం ధరల పెరుగుదలకు కారణమయ్యే అవకాశాలున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బ్యారెల్ ధర 80 డాలర్లకు పెరిగిందని, క్రమ క్రమంగా మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచబోమనే కేంద్ర ప్రభుత్వ ప్రకటన కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు. దీంతో ఆయా దేశాల్లోని భారతీయుల బాగోగులు పట్టించుకునే వారే కరువయ్యారనే విమర్శలున్నాయి. దేశ వ్యాప్తంగా ఆయా పార్లమెంటు నియోజక వర్గాల వారీగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి..ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పల్లె వెలుగు

శుక్రవారం 06/03/2026

# నిధులు గాయబ్.. నియామకాలు హుష్ కాకి

తెలంగాణ 1956కు ముందు హైదరాబాద్ రాష్ట్రంగా ఉన్నది. అప్పుడు తెలంగాణ వార్షిక ఆదాయం రూ.120 కోట్లు. ఆ సమయంలో రూ.22 కోట్ల వార్షిక ఆదాయంతో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని తెలంగాణతో కలిపితే ఏమవుతుందని ఫజల్ అలీ కమిషన్ నివేదికలో చెప్పారో సరిగ్గా అదే జరిగింది. తెలంగాణ 1956కు ముందు హైదరాబాద్ రాష్ట్రంగా ఉన్నది. అప్పుడు తెలంగాణ వార్షిక ఆదాయం రూ.120 కోట్లు. ఆ సమయంలో రూ.22 కోట్ల వార్షిక ఆదాయంతో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని తెలంగాణతో కలిపితే ఏమవుతుందని ఫజల్ అలీ కమిషన్ నివేదికలో చెప్పారో సరిగ్గా అదే జరిగింది. 1956 నవంబర్‌లో ఉమ్మడి రాష్ట్రం ఏర్పడితే, మార్చిలో బడ్జెట్ రూపొందించినప్పుడు నిజాం రూపొందించిన ప్రాజెక్టుకు తెలంగాణ మిగులు నిధులు రూ.67 కోట్లలో నుంచి రూ.12 కోట్లను కేటాయించాలని తెలంగాణ శాసనసభ్యులు అడిగితే డబ్బెక్కడిది? ఉన్న కాస్తా ఖర్చయిపోయింది అని చెప్పారు అప్పటి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి. అప్పటికే అంటే 5 నెలల కాలంలో కేంద్రానికి వారు పడ్డ రూ.12 కోట్ల అప్పు తీర్చారో, ప్రకాశం బరాజ్, ధవళేశ్వరం ప్రాజెక్టు రిపేర్లు చేశారో, వ్యక్తిగత ఖాతాల్లో జమ చేశారో తెలియదు కానీ, కోట్ల రూపాయల మిగులు నిధులు మాంత్రికుల చేతిలో ఛూమంత్రకాళీ అన్నట్టుగా మాయమయ్యాయి. తెలంగాణకు చెందిన చెన్నారెడ్డి లాంటి నాయకులు పట్టుకున్న పద్దుల ప్రకారం ఏ ప్రాంతం అభివృద్ధి కోసం చేసిన ఖర్చు, ఏ ప్రాంతం ఇచ్చే పింఛన్లు ఆ ప్రాంతానికొచ్చే ఆదాయంలో నుంచి ఖర్చు పెట్టాలన్నది విలీన నిబంధన. కానీ 1957-58 బడ్జెట్‌లోనే ఆంధ్ర ప్రాంతంలో రూ.34 కోట్ల ఖర్చుకు బదులుగా రూ.37 కోట్లు ఖర్చు పెట్టారని, తెలంగాణలో ఖర్చు పెట్టాల్సిన రూ.23 కోట్లకు బదులుగా రూ.18 కోట్లు మాత్రమే ఖర్చు చేశారనీ చెన్నారెడ్డి శాసనసభకు చూపించారు. అసలు రూ.37 కోట్లు, రూ.23 కోట్లు కూడా బహుశా తెలంగాణ మిగులు నిధులు రూ.60 కోట్లు అయి ఉంటాయని కూడా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అసలు లేకపోతే రూ.22 కోట్ల ఆదాయం ఆంధ్రా వారి ఖర్చులకే సరిపోనప్పుడు, పై రూ.37 కోట్లు ఒక్క సంవత్సరంలో ఎక్కడి నుంచి వచ్చి ఉంటాయి? ఈ పరిస్థితి సరిగ్గా అంచనా వేసిన ఫజల్ అలీని చాలా అభినందించాల్సిందే. తెలంగాణ పట్ల కాంగ్రెస్ చేసిన తప్పుల చిట్టాను క్రితం వారాల్లోని వ్యాసాల్లో తెలుసుకున్నాం. ఇప్పుడు మరిన్ని పరిశీలిద్దాం. 29. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగాల నియామకం, పదోన్నతులు, వేతనాల సవరణ, బదిలీలు, విధుల నిర్వహణలో తెలంగాణ ప్రాంతానికి జరిగినంత అన్యాయం బహుశా దేశంలోని ఏ ఇతర రాష్ట్రానికి జరిగి ఉండకపోవొచ్చు. ఇష్టం వచ్చినప్పుడల్లా రాజోలిబండ గేట్లు పగులగొట్టి తమ ప్రాంతానికి నీళ్లు పారించుకున్నట్టుగానే ఆంధ్రా పాలకులు తెలంగాణ నిబంధనల గేట్లు ఎత్తివేసి, వేలు, లక్షల ఉద్యోగాలను కొల్లగొట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం ఆంధ్రా నాయకులనే ముఖ్యమంత్రులుగా నియమించింది. ఇది 29వ తప్పు. 30. నిబంధనల ప్రకారం తెలంగాణకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి. కానీ ఆ నిబంధనలకు ముఖ్యమంత్రి కాగానే రెండోరోజే తిలోదకాలు ఇచ్చారు సంజీవరెడ్డి. ఇది 30వ తప్పు. పైగా తెలంగాణ శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి సహా సభ్యులుగా ఉండాల్సిన రీజినల్ కౌన్సిల్‌ను కుదించి ఒక కమిటీగా చేసి, తెలంగాణ అన్న పదం తీసివేసి, తెలంగాణ సెటిలర్స్‌ను తెలంగాణ వారిలో విశాలాంధ్ర మద్దతుదారులను ఆ కమిటీలో సభ్యులుగా నియమించారు. తద్వారా తెలంగాణ భూముల కొనుగోళ్లు, ప్రాజెక్టులు, ఉద్యోగాలు, నిధుల విషయంలో తన మాటే చెల్లుబాటు అయ్యేటట్టు చేసుకున్నారు నీలం సంజీవరెడ్డి. నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయని తెలిసినా పట్టించుకోని నెహ్రూ, తెలంగాణకు జరిగిన అన్యాయంలో మొదటి ముద్దాయి. 31. ఉద్యోగ రంగంలో ఆంధ్రా వారిని ఉన్నత ఉద్యోగాల్లో నియమించేసరికి తెలంగాణ ఉద్యోగులు చాలా వేధింపులకు, వివక్షకు గురయ్యారు. అన్యాయాలు ఈ విధంగా కొనసాగుతూ వచ్చాయి. 32. ముల్కీ నిబంధనలను ఎక్కడా అమలు కాలేదు. వాటిని ఆంధ్రాపాలకులు పూర్తిగా తోసిపుచ్చారు. 33. ఉపాధ్యాయ ఉద్యోగాల్లో స్థానికేతరులనే ఎక్కువశాతం నియమించడం. 34. తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయిమెంట్‌ను రద్దు చేసి, ఆంధ్ర ప్రాంత నిబంధనలను అమలు చేయడం. దీని వల్ల నిజాం ప్రదభుత్వంలో అధిక వేతనాలు పొందిన వారిజీతాలు తగ్గి, వారు నష్టపోయారు. 35. నిబంధనల్లో ఉన్న



నిష్పత్తిని పాటించకుండా 1961 వరకు అన్ని ఉద్యోగాలను వలస పాలకులు ఆంధ్ర వారికే కట్టబెట్టారు. 36. తెలంగాణలో ఉన్న 500 సాంకేతిక ఉద్యోగాల్లో తెలంగాణ వారిని కేవలం 327 ఖాళీల్లో నింపి, మిగతా వాటిలో ఆంధ్రా వారిని నియమించారు. అదే ఆంధ్ర ప్రాంతంలో 1000 ఖాళీలుండగా, 1751 మందిని ఆంధ్రలో నియమించారు. ఈ అన్యాయాలన్నింటిపై కేసులు వేసి కోర్టులో గెలిచినా, ఆ తీర్పులను ఆంధ్రా పాలకులు పట్టించుకోలేదు. 37. సహకార శాఖలో స్థానికులను పక్కనపెట్టి, వారి సీనియారిటీని విస్మరించి, 400 మంది నాన్ గెజిటెడ్ ఆంధ్ర ఉద్యోగులను రప్పించి, గెజిటెడ్ అధికారులుగా ఆ ఖాళీలను నింపారు. 38. ఇక ఈ వివక్షతో అన్ని శాఖల్లో తెలంగాణ వారి సంఖ్య తగ్గుతూ వచ్చింది. తెలంగాణలో ఉన్న 70 డిప్యూటీ రిజిస్ట్రార్ పదవుల్లో కేవలం 9 మంది తెలంగాణ వారు ఉన్నారు. పంచాయతీరాజ్‌శాఖలో తొమ్మిది జిల్లాల్లో తెలంగాణకు చెందిన ఒక్కరు కూడా అధికారిగా లేరు. అటవీశాఖలో తెలంగాణ వారిని, వారి సీనియారిటీని పూర్తిగా పక్కనపెట్టి ఆంధ్ర అధికారులకు మాత్రమే ప్రమోషన్లు కల్పించింది. వలస పాలకులను ప్రశ్నించిన వారికి వేధింపులే మిగిలాయి. ఆంధ్ర ప్రాంతంలో తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్లు ఇచ్చి, తెలంగాణ తహసీల్దార్లకు మాత్రం ఆ పదోన్నతులను వర్తింపజేయలేదు. మున్సిపల్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ శాఖల్లో కూడా ప్రమోషన్ల విషయంలో ఇటువంటి వివక్షను నిరాటంకంగా సాగించారు. 39. హైదరాబాద్ రాష్ట్రంలో ఇచ్చిన స్కేల్ ప్రకారం మంచి వేతనాలు అందుకున్న స్థానిక ఉద్యోగులు ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక నష్టాల పాలయ్యారు. ఇక్కడ ఉన్న స్కేల్ వీరికి ఇచ్చి, కొత్తగా నిర్ణయించిన జీతాలు ఆంధ్ర వారికి ఇవ్వాల్సి ఉండగా, తెలంగాణ ప్రాంత ఉద్యోగుల జీతాలు కూడా తక్కువ స్కేలుకు దింపి, ఎనలేని కష్టాలు కల్పించారు. ఇలాంటి అనుభవాల తర్వాత ప్రాంతాల ఆదాయం ఎలా ఖర్చు చేయాలన్న విషయంపై తెలంగాణ రీజినల్ కమిటీ ఓ విధానాన్ని రూపొందించింది. 1. భూమి శిస్తు, ఎక్సైజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, అటవీ శాఖ, వాహనాలపై పన్ను, అమ్మకపు పన్ను, సాధారణ పరిపాలన, న్యాయ శాఖ, జైళ్లు, పోలీసులు, విద్య, వైద్యం, ప్రజారోగ్యం, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, కమ్యూనిటీ అభివృద్ధి, విద్యుచ్ఛక్తి, మొదలైన శాఖలు, రంగాల్లో ప్రాంతాల ఆదాయం, ఖర్చు ఆయా ప్రాంతాలకే ఉండాలి. 2. హైదరాబాద్‌లో అయ్యే ఖర్చు కూడా స్థానికంగా ఉండాలి. 3. మిగతా రాష్ట్రానికి పెట్టే ఖర్చు, కామన్ సర్వీసెస్‌కు అయ్యే ఖర్చు 2:1 నిష్పత్తిలో ఉండాలి. అప్పుడు తెలంగాణ జనాభా తక్కువగా ఉండేది. ఆంధ్ర నాయకుల్లో ఒక్క పుచ్చలపల్లి సుందరయ్య మాత్రమే 1961లో తెలంగాణ ఆదాయం.. ఆంధ్రకు ఖర్చు పెడుతున్నారని పాలకులను విమర్శించారు. తెలంగాణ ఆదాయం కనీసం తెలంగాణకైనా ఖర్చు పెట్టడంలేదు. 1961లో ప్రణాళిక ప్రకారం రూ.305 కోట్లు ఆదాయం. అందులో ఆంధ్రకు రూ.200 కోట్లు, తెలంగాణకు రూ.105 కోట్లు ప్రభుత్వం ఖర్చును పేర్కొన్నది. కానీ, అది అన్యాయం. ప్రాంతాల వారీగా ఆదాయం విడివిడిగా చూసినా రూ.200 కోట్లు తెలంగాణకు ఖర్చు పెట్టి, రూ.105 కోట్లు ఆంధ్రకు ఖర్చు పెట్టినా, ఇంకా తెలంగాణకు మిగులు నిధులను ఆంధ్రా వాడుకున్నట్టే అని 1961లో గవర్నర్ ప్రసంగం తర్వాత తన ప్రసంగంలో సుందరయ్య తప్పుబట్టారు. అంతవరకు ఏటా జరుగుతున్న అన్యాయాల గురించి గట్టిగా వాదించారు. అటువంటి దోపిడీ పర్యవసానం గురించి ఆంధ్రా కాంగ్రెస్ నాయకులు ఆలోచించాలని కూడా సలహా ఇచ్చారు సుందరయ్య. తెలంగాణ నాయకుడు రావి నారాయణరెడ్డి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 1956 నుంచి 1961 వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ.21 కోట్ల మిగులు నిధులున్నాయనీ, వాటితో గ్రామాల్ని విద్యుదీకరణ చేయాలని కోరారు. తెలంగాణ మిగులు నిధులను వలస పాలకులు ఆంధ్రలో ఖర్చు చేసి, ఇక్కడ అభివృద్ధికి ఖాళీ ఖజానా చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్ర ప్రాంతంలో తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్లు ఇచ్చి, తెలంగాణ తహసీల్దార్లకు మాత్రం ఆ పదోన్నతులను వర్తింపజేయలేదు. మున్సిపల్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ శాఖల్లో కూడా ప్రమోషన్ల విషయంలో ఇటువంటి వివక్షను నిరాటంకంగా సాగించారు. 39. హైదరాబాద్ రాష్ట్రంలో ఇచ్చిన స్కేల్ ప్రకారం మంచి వేతనాలు అందుకున్న స్థానిక ఉద్యోగులు ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక నష్టాల పాలయ్యారు. ఇక్కడ ఉన్న స్కేల్ వీరికి ఇచ్చి, కొత్తగా నిర్ణయించిన జీతాలు ఆంధ్ర వారికి ఇవ్వాల్సి ఉండగా, తెలంగాణ ప్రాంత ఉద్యోగుల జీతాలు కూడా తక్కువ స్కేలుకు దింపి, ఎనలేని కష్టాలు కల్పించారు. ఇలాంటి అనుభవాల తర్వాత ప్రాంతాల ఆదాయం ఎలా ఖర్చు చేయాలన్న విషయంపై తెలంగాణ రీజినల్ కమిటీ ఓ విధానాన్ని రూపొందించింది. 1. భూమి శిస్తు, ఎక్సైజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, అటవీ శాఖ, వాహనాలపై పన్ను, అమ్మకపు పన్ను, సాధారణ పరిపాలన, న్యాయ శాఖ, జైళ్లు, పోలీసులు, విద్య, వైద్యం, ప్రజారోగ్యం, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, కమ్యూనిటీ అభివృద్ధి, విద్యుచ్ఛక్తి, మొదలైన శాఖలు, రంగాల్లో ప్రాంతాల ఆదాయం, ఖర్చు ఆయా ప్రాంతాలకే ఉండాలి. 2. హైదరాబాద్‌లో అయ్యే ఖర్చు కూడా స్థానికంగా ఉండాలి. 3. మిగతా రాష్ట్రానికి పెట్టే ఖర్చు, కామన్ సర్వీసెస్‌కు అయ్యే ఖర్చు 2:1 నిష్పత్తిలో ఉండాలి. అప్పుడు తెలంగాణ జనాభా తక్కువగా ఉండేది. ఆంధ్ర నాయకుల్లో ఒక్క పుచ్చలపల్లి సుందరయ్య మాత్రమే 1961లో తెలంగాణ ఆదాయం.. ఆంధ్రకు ఖర్చు పెడుతున్నారని పాలకులను విమర్శించారు. తెలంగాణ ఆదాయం కనీసం తెలంగాణకైనా ఖర్చు పెట్టడంలేదు. 1961లో ప్రణాళిక ప్రకారం రూ.305 కోట్లు ఆదాయం. అందులో ఆంధ్రకు రూ.200 కోట్లు, తెలంగాణకు రూ.105 కోట్లు ప్రభుత్వం ఖర్చును పేర్కొన్నది. కానీ, అది అన్యాయం. ప్రాంతాల వారీగా ఆదాయం విడివిడిగా చూసినా రూ.200 కోట్లు తెలంగాణకు ఖర్చు పెట్టి, రూ.105 కోట్లు ఆంధ్రకు ఖర్చు పెట్టినా, ఇంకా తెలంగాణకు మిగులు నిధులను ఆంధ్రా వాడుకున్నట్టే అని 1961లో గవర్నర్ ప్రసంగం తర్వాత తన ప్రసంగంలో సుందరయ్య తప్పుబట్టారు. అంతవరకు ఏటా జరుగుతున్న అన్యాయాల గురించి గట్టిగా వాదించారు. అటువంటి దోపిడీ పర్యవసానం గురించి ఆంధ్రా కాంగ్రెస్ నాయకులు ఆలోచించాలని కూడా సలహా ఇచ్చారు సుందరయ్య. తెలంగాణ నాయకుడు రావి నారాయణరెడ్డి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 1956 నుంచి 1961 వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ.21 కోట్ల మిగులు నిధులున్నాయనీ, వాటితో గ్రామాల్ని విద్యుదీకరణ చేయాలని కోరారు. తెలంగాణ మిగులు నిధులను వలస పాలకులు ఆంధ్రలో ఖర్చు చేసి, ఇక్కడ అభివృద్ధికి ఖాళీ ఖజానా చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. విశాలాంధ్రను విశాలాంధ్రను సమర్థించిన ఆయన తర్వాతి రోజుల్లో అట్లా సమర్థించినందుకు పశ్చాత్తాపపడ్డారు. ఈ రకంగా శాసనసభలో కొందరు గట్టిగా వాదించినా దున్నపోతు మీద వాన కురిసిన చందంగా కాంగ్రెస్ నాయకులు, ఆంధ్రా వలస పాలకులు ప్రవర్తించారు. అప్పట్లో అనధికారికంగా చక్కర్లు కొట్టిన ఒక వార్త గురించి ఇక్కడ చెప్పుకోవాలి. 1982లో నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి పదవి నుంచి దిగిపోయే ముందు తన కుమారుడిని పిలిచి ఒక సూట్‌కేస్ ఇచ్చి, అనంతపురంలో ఉండే తన స్నేహితుడికి ఇవ్వాలని చెప్పారంట. అందులో దాదాపు రూ.42 కోట్లు ఉన్నాయనేది అప్పట్లో ప్రచారం జరిగింది. సంజీవరెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు తన తండ్రి స్నేహితుడి దగ్గరకు వెళ్లి సూట్ కేస్ గురించి అడిగితే 'ఏ సూట్‌కేస్? నాకేం తెలియదు?' అని అన్నారంట. కర్మ ఎవరినీ వదలదు కదా! ఇంకొక విచిత్రమైన విషయం ఏమిటంటే, ఇదే సంజీవరెడ్డి 1977 నుంచి 1982 వరకు రాష్ట్రపతి పదవి అలంకరించారు. తన మాట వినే వ్యక్తి కావాలని ఇందిరాగాంధీ ఆయనను ఎన్నుకున్నారనే అభిప్రాయం ఉన్నది. అలా 1956 నుంచి 1982 వరకు చేసే అవినీతి పనులన్నీ అయిపోయాక ఒక పుస్తకం రాశారు.. అందులో పలు నీతి ప్రవచనాలు చెప్పుకొచ్చారు. భయం, పక్షపాత ధోరణి లేకుండా ఒక రాష్ట్రపతి ఎలా ప్రవర్తించాలి అనే అంశం పలు వివరాలను రాశారు. నీతులు ఉన్నది చెప్పటానికే కదా!విశాలాంధ్రను విశాలాంధ్రను సమర్థించిన ఆయన తర్వాతి రోజుల్లో అట్లా సమర్థించినందుకు పశ్చాత్తాపపడ్డారు. ఈ రకంగా శాసనసభలో కొందరు గట్టిగా వాదించినా దున్నపోతు మీద వాన కురిసిన చందంగా కాంగ్రెస్ నాయకులు, ఆంధ్రా వలస పాలకులు ప్రవర్తించారు.

## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది

పలువురు కేంద్ర కమిటీ సభ్యులు లొంగిపోగా, మరికొందరు వివిధ ఎన్‌కౌంటర్లలో మృతి చెందారు. తెలంగాణకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తెలంగాణలో ఒకప్పుడు ఉవ్వెత్తున ఎగిసిపడిన నక్సల్బరీ స్ఫూర్తి విప్లవోద్యమం, వరుస ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లు, అరెస్టులతో క్రమంగా క్షీణిస్తున్నది. 1967లో బెంగాల్‌లోని నక్సల్బరీ గ్రామంలో ప్రారంభమైన ఉద్యమం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు విస్తరించింది. ఆ తర్వాత సీపీఐ (మావోయిస్టు) రూపంలో కొనసాగిన ఈ ఉద్యమం ప్రస్తుతం ముగింపు దశకు చేరుకున్నట్టు కనిపిస్తున్నది. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. పలువురు కేంద్ర కమిటీ సభ్యులు లొంగిపోగా, మరికొందరు వివిధ ఎన్‌కౌంటర్లలో మృతి చెందారు. తెలంగాణకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. లొంగిపోయిన వారిలో మల్లా రాజిరెడ్డి (దేవ్‌జీ), బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు. వీరు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ తర్వాత కూడా తెలంగాణకు చెందిన కొందరు మావోయిస్టుల ఆచూకీ తెలియకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. సిద్దిపేట జిల్లా ధర్మారం గ్రామానికి చెందిన రంగబోయిన భాగ్య అలియాస్ రూపి ఉత్తర బస్తర్‌లో ఏరియా కమాండర్‌గా ఉన్నట్టు సమాచారం. అక్కన్నపేటకు చెందిన కాశబోయిన స్వరూప 25 ఏండ్ల క్రితమే అజ్ఞాతంలోకి వెళ్లారు. నంగునూరు ప్రాంతానికి చెందిన రంగు అరుణ అలియాస్ పద్మక్క దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీలో సభ్యురాలిగా పనిచేసినట్టు తెలిససింది. వీరు ఇంకా అడవిలోనే ఉన్నారా? భద్రతా బలగాలకు లొంగిపోయారా? ఎన్‌కౌంటర్లలో మరణించారా? అనేది నేటికీ స్పష్టత లేదు. నాటి పీపుల్స్‌వార్, జనశక్తి దళాల్లో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన అనేకమంది కీలక నేతలు ఉన్నారు. కాలక్రమేణా వారు పలు ఎన్‌కౌంటర్లలో మరణించగా, మరికొందరు పోలీసులకు లొంగిపోయారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి సుమారు 11 మంది నేతలు మాత్రమే మావోయిస్టు పార్టీలో ఉన్నారని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని జైళ్లలో వందల సంఖ్యలో వివిధ కేసులలో పలువురు వ్యక్తులు నిర్బంధంలో ఉన్నారు. కొందరు విచారణ ఖైదీలుగా కొన్నేండ్లుగా కారాగారాల్లోనే మగ్గుతున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన సంధ్యారెడ్డి 40 ఏండ్ల క్రితం మావోయిస్టు పార్టీలోకి వెళ్లారు. ఇంతవరకు ఆమె జాడ తెలియడం లేదు. సినీ రచయిత కాకరాల కుమార్తె దుర్గా జాడ కూడా కానరావడం లేదు. దుర్గా పటేల్ సుధాకర్‌రెడ్డి సహచరి. కాకరాల మరో కుమార్తె సునీత పోలీసులకు లొంగిపోయారు. సునీత శాంతి చర్చల ప్రతినిధి సుధాకర్ సహచరి. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి శ్రీనివాస్ అలియాస్ విశ్వనాథ్ సీపీఐ ఎంఎల్ జనశక్తి పార్టీలోకి 28 ఏండ్ల క్రితం వెళ్లిపోయారు. ఇంతవరకు అతని ఆచూకీ లేదు. తల్లిదండ్రులు చనిపోయినా కడసారి చూపు కోసం తుమ్మలపల్లి శ్రీనివాస్ రాలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన బండి చంద్రం అలియాస్ మహేశ్ 28 ఏండ్ల క్రితం నక్సల్స్‌లోకి వెళ్లిపోయారు. నేటివరకు అతని ఆచూకీ కూడా లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చందుర్తి మండల కేంద్రానికి చెందిన బత్తుల కాంతారావు అలియాస్ నవీన్ 30 ఏండ్ల క్రితం మావోయిస్టు పార్టీలోకి వెళ్లిపోయారు. దండకారణ్యం నుంచి ఆంధ్ర-ఒడిశా సరిహద్దుకు బదిలీపై వెళ్లారు. సీపీఐ ఎంఎల్ పీపుల్స్ వార్ పార్టీ, సీపీఐ ఎంఎల్ జనశక్తి పార్టీలు ఏర్పాటైన సమయంలో అజ్ఞాతంలోకి వెళ్లిన.. దగ్గు రాజలింగం వంటి పలువురు యువకుల జాడ కూడా కానరావడం లేదు. ఇటీవల కాలంలో వందల సంఖ్యలో మావోయిస్టులు లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్లు జరిగినా, ఈ తొమ్మిది మంది ఆచూకీ తెలియకపోవడంతో ఆయా కుటుంబ సభ్యులు కన్నీరు పెడుతున్నారు. 'కొడుకుల్లారా.. బిడ్డల్లారా.. ఎక్కడున్నా ఇంటికి రండి' అంటూ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. అదృశ్యమైన తమ వారి ఆచూకీపై స్పష్టత రాకపోవడం ఆ కుటుంబాల్లో ఆవేదనను పెంచుతున్నది. మావోయిస్టు మాజీ సిద్ధాంతకర్త మల్లోజుల వేణుగోపాల్ (సోను దాదా) వ్యాఖ్యల ప్రకారం.. సిద్ధాంతపరమైన పొరపాట్లు, వ్యూహపరమైన తప్పిదాలు పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయేలా చేశాయి. దేశంలో కమ్యూనిజం శతాబ్దకాలంపాటు ప్రయాణం చేసినప్పటికీ, నేటి వామపక్షాలు సంక్షోభంలో ఉన్నాయి. ప్రస్తుత తరంలో ఉద్యమాల పట్ల ప్రజల్లో ఆసక్తి తగ్గిందని విశ్లేషకులు చెప్తున్నారు. దశాబ్దాల క్రితంతో పోల్చితే నేటి సామాజిక స్థితిగతులు మారాయి. ముఖ్యంగా శాంతియుత తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం, తొమ్మిదిన్నరేండ్లపాటు సాగిన కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలనతో ప్రజలకు ప్రజాస్వామిక పంథాపై విశ్వాసం పెరిగింది. యువత మావోయిస్టు పార్టీలోకి వెళ్లడం ఆగిపోవడానికి ఇవన్నీ కూడా కారణాలుగా చెప్పవచ్చు. చదువు, ఉద్యోగం, కెరీర్‌పై ఫోకస్ పెరిగింది. అయితే, పీడిత వర్గాలు ఉన్నంతవరకు ప్రజాస్వామికంగా ప్రశ్నించే గొంతులు మూగబోవు. కానీ పోరాట పంథానే రూపాలు మార్చుకుంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయుధాలు పట్టుకోవడం, అడవికి వెళ్లడం సమాజంలోని సమస్యలకు పరిష్కారం కాదు. ప్రజాస్వామిక విధానంలో పోరాటం కొనసాగించాల్సిన తరుణమిది.కొందరు మావోయిస్టుల ఆచూకీ తెలియకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. సిద్దిపేట జిల్లా ధర్మారం గ్రామానికి చెందిన రంగబోయిన భాగ్య అలియాస్ రూపి ఉత్తర బస్తర్‌లో ఏరియా మావోయిస్టు పార్టీలోకి వెళ్లారు. ఇంతవరకు ఆమె జాడ తెలియడం లేదు. సినీ రచయిత కాకరాల కుమార్తె దుర్గా జాడ కూడా కానరావడం లేదు. దుర్గా పటేల్ సుధాకర్‌రెడ్డి సహచరి. కాకరాల మరో కుమార్తె సునీత పోలీసులకు లొంగిపోయారు. సునీత శాంతి చర్చల ప్రతినిధి సుధాకర్ సహచరి. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి శ్రీనివాస్ అలియాస్ విశ్వనాథ్ సీపీఐ ఎంఎల్ జనశక్తి పార్టీలోకి 28 ఏండ్ల క్రితం వెళ్లిపోయారు. ఇంతవరకు అతని ఆచూకీ లేదు. తల్లిదండ్రులు చనిపోయినా కడసారి చూపు కోసం తుమ్మలపల్లి శ్రీనివాస్ రాలేదు.ఆంధ్ర-ఒడిశా సరిహద్దుకు బదిలీపై వెళ్లారు. సీపీఐ ఎంఎల్ పీపుల్స్ వార్ పార్టీ, సీపీఐ ఎంఎల్ జనశక్తి పార్టీలు ఏర్పాటైన సమయంలో అజ్ఞాతంలోకి వెళ్లిన.. దగ్గు రాజలింగం వంటి పలువురు యువకుల జాడ కూడా కానరావడం లేదు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com